18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 31 జనవరి 2025 | పేజీలు 17

## తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి
# నిధులివ్వండి

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**

### అనంతపురం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**టూరిజం బ్రోచర్లను ఎమ్మెల్యేకు అందజేసిన కలెక్టర్**



**రాప్తాడు, మేజర్ న్యూస్ :**
రాప్తాడు నియోజకవర్గంలో తాగునీటి పైప్ లైన్ల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుకున్న అడ్డంకులను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం ఆమె కలెక్టరేట్ లో ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో కలసి కలెక్టర్ ను కలిశారు. అంతక ముందు రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లో ఉన్న తాగు నీటి సమస్య, పైప్ లైన్ నిర్మాణాలు తదితర వాటి గురించి చర్చించారు. అధికారుల నుంచి అన్ని వివరాలు తీసుకున్న తర్వాత కలెక్టర్ ను కలిశారు.

మిగతా 03 ››

**మాజీ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ స్థలానికే ఎసరు ..**

**నగరం నడిబొడ్డున ఒకటిన్నర ఎకర హాంఫట్..**

# దర్గా కబ్జా




**అనంతపురం, మేజర్ న్యూస్**
ఖాళీ స్థలం కనిపిస్తే చాలు గుడిసెలు వేయడం.. ఆ స్థలాన్ని కబ్జా చేయడం.. అసలైన యజమానితో బేరం మాట్లాడుకోవడం.. బేరం కుదరకపోతే సెంట్ల చొప్పున అమాయకులకు విక్రయించడం.. ఆ తర్వాత పాగా ఎత్తేయడం.. ఇది ఆ కుల సంఘం నేతలకు ఆనవాయితీగా వస్తుంది. ఇదేవిధంగా తాజాగా దర్గాగా కబ్జా చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతపురం నగరం నడిబొడ్డున ఒకటిన్నర ఎకరా అ నాయకులు హంఫట్ అనిపించారు. అనంతపురం వైద్య కళాశాలలో ప్రొఫెసర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన ఆ మాజీ డాక్టర్ కు చెందిన స్థలంలో పేదలతో గుడారాలు వేయించారు. దాదాపు ఒకటిన్నర ఎకరా స్థలంలో ఒక్కొక్క సెంటు చొప్పున విక్రయిస్తున్నారు. ఈ స్థలంలో సెంట్ విలువ రూ. 30 లక్షలు పలుకుతోంది. అలాంటి ఈ స్థలంలో కారు చౌకగా ముందు సెంట్ కు రూ. 10000 వసూలు చేసి ఆ తర్వాత సెంట్ లక్ష రూపాయలకు విక్రయించే విధంగా అమాయకులను ప్రలోభ పెడుతున్నారు. ఇప్పటికే మాజీ ప్రొఫెసర్ సంబంధిత స్టేషన్ పోలీసులకు లిఖీత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

> **దర్గాగా కబ్జా చేసిన ఆ కుల సంఘం నేతలు ఎవరు.. వారి వెనుక ఉండి రూ. కోటికి శఠగోపం పెట్టాలని చూస్తున్న నాయకులెవరు.. ఆ సంఘం ఏది.. వారి ఊరు పేరు పూర్వపరాలు.. ఇలా అన్ని ఆధారాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**



### జెడ్పీ సమావేశంలో
# ఆగ్రహంతో ఊగిపోయిన ఇరుపక్షాలు..

**సర్దుబాటు చేసిన కాలవ..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జెడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. నిధుల మంజూరు, అభివృద్ధి విషయంలో మీ పాలనలో ఏమి జరిగిందని? వైకాపా సభ్యులను ఉద్దేశించి అధికార పక్షం, ఇప్పుడు మీరెందుకుఅడ్డుకొంటారని వైకాపా నేతలు పరస్పరం విమర్శలకు దిగారు. వివిధ అంశాలపై ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకొనే దశలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కల్పించుకొని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. హంద్రీనీవా కింద చెరువులకు నీరందించే విషయంపై ఆయన మాట్లాడుతూ... జిల్లాలో చెరువులకు మొదట నీరిచ్చింది చంద్రబాబు నాయుడేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పాలనను గాలికి వదిలేయడంతోనే ఈ సారి నీటి సరఫరా ఆలస్యం అయిందని వివరించారు. కాలువకు గండ్లు పడ్డ ప్రాంతాల్లో పూడ్చివేత పనులు చేపట్టడం జరుగుతొందన్నారు. హంద్రీనీవా కాలువ పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారని చెప్పారు. అలాగే కంది కొనుగోలు అంశంపై మాట్లాడుతూ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతుల్లో అవగాహనా లోపంతో ఎక్కువమంది ప్రయోజనం పొందలేక పోతున్నారన్నారు.

మిగతా 02 ››

**అక్రమ ఇసుక తరలించి సొమ్ము చేసుకునే వారికి వరంగా అక్కడ ఉన్న స్థానికులకు కళ్ళముందే తరలిస్తుంటే శాపంగాను ఏమి చేయలేక మౌనంగా ఉండి పోతున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి రెచ్చిపోతున్న అక్రమ ఇసుక మట్టి వాహనాలను పట్టుకుంటున్న డబ్బు మీద ఆశ సిస్టం మీద వ్యతిరేకంగా ఆలోచన ఉన్నంతవరకు మండలంలో ఏ శాఖ వాళ్ళు కూడా ఏమి చేయలేకపోతున్నారు క్రైమ్ చావదు కొత్త రూపాన్ని మార్చుకుంటుంది అంతే.**

## దోచుకొనే వారికి
# దోచుకున్నంత

**పరిగి మేజర్ న్యూస్:**
ఒకసారి పరిగి మండలాన్ని పరిశీలిస్తే బంగాళాఖాతం సముద్రంలో చూడడానికి ప్రశాంతంగా ఉంది. లోపల జరిగే ఇసుక మట్టి మాఫియా ఏమి జరగడం లేదు అన్నట్టుగా జిల్లా ఉన్నత అధికారులకూ తెలిసి కూడా ఏమీ ఎరగనట్టు ఉన్నారు. అయితే ఈ అక్రమార్కులు మాత్రం ధైర్యం ముందు పుట్టి వాహనాల్లో ఇసుక అక్రమ మట్టి తరలిస్తున్నారు భయం లేనివారు కాబట్టే వారు ఇష్ట రాజ్యంగా దోచుకుంటున్నారు.

03



## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం..

**జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి బండ్ల హరికృష్ణ**




**పుట్టపర్తి మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్, ఉపాది కార్యాలయం ద్వారా జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతకు ప్రయివేటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి బండ్ల హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన పుట్టపర్తి సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు చేసి వివిధ రంగాలలో అక్కడ నిరుద్యోగ యువతకు 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశములు కల్పించటం జరుగుతుందన్నారు. హిందూపురం పార్లమెంట్ పరధిలో రామగిరి మండలంలో స్కిల్ కళాశాల ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, భోజన వసతులు

మిగతా 03 ››



## రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి..

**జనరిక్ మందుల దుకాణం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోండి**



**పామిడి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో వెనుకబడిన తరగతుల సంక్షేమంకోసం కూటమి ప్రభుత్వం రాయితి రుణాలను మంజూరు చేస్తుందని, అర్హులు అంతా సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేజోష్ణ. గురువారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు నమోదుకు గడువు ఉంటుందన్నారు. బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాలకు సంబంధించి 2024-25 ఏడాదికి గాను స్వయం ఉపాధి పథకంలో భాగంగా ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. అర్హుల లైన వారు జనరిక్ మందుల దుకాణం కోసం నమోదు చేసుకోవాలని తెలిపారు.

## నా విజయంలో దివ్యాంగులు ఓ భాగమే!!

### గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో విభిన్న ప్రతిభా వంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్ సారథ్యంలో దివ్యాంగులు సైతం నా విజయానికి ఎంతో కృషి చేశారని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొ న్నారు. పట్టణంలోని పీ కొండాపురం గ్రామం రోడ్డులో విశాల ఫెర్రర్ దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ను గురువారం టీడీపీ మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కమ్యూనిటీ హాలుకు మరుగుదొడ్లు, ప్రహరీ గోడ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తాన న్నారు. అలాగే మరింత విశాలంగా కమ్యూనిటీ హాలు నిర్మాణంకు తోడ్పాటునందిస్తానన్నారు. దివ్యాంగులకు ఓ మంచి రోజున దుస్తులు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఎం పీడీఓ తేజోత్స్న, ఈఓఆర్డీ రాజేంద్ర కృష్ణకుమార్, ఈఓ గోపాల్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాక ర్ చౌదరి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, ఏపీ గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు జింకల సం జీవకుమార్, ముసలిరెడ్డి, బొమ్మా మోహన్ కృష్ణ, రామాంజనేయులు యాదవ్, ఆదినారాయణ, కుళ్లాయప్ప, రామాంజ నేయులు నాయక్, హమాలీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మ గాంధీజీకి ఘన నివాళి అర్పించిన సన్ రైజర్స్ పాఠశాల విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళి అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, విద్యార్థులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని పేర్కొన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు కూడా మహాత్మా గాంధీ గురించి మాట్లాడుతూ గుజరాత్ లోని పోర్బందర్ లో 1869 అక్టోబర్ 2వ తేదీన జన్మించిన మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర పోరాటంలో ఆంగ్లేయుల పాలనకు చరమ గీతం పాడి, దేశ స్వాతంత్ర సాధనకు చేసిన కృషిని గురించి వివరిస్తూ, జనవరి 30, 1948లో నాథూరామ్ గాడ్సే చేతిలో హత్య గావించిన ఘటనలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్పీ సమావేశంలో ఆగ్రహంతో ఊగిపోయిన ఇరుపక్షాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ శాఖ, ఇతర అనుబంధ శాఖలతో ముందే చర్చించి సమన్వయం చేసివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కనీసం ఇప్పుడైనా జిల్లా యంత్రాంగం చొరవచూపి సంబంధిత అధికారులను సమావేశపరచి కంది కొనుగోళ్ల వేగవంతమయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా తేమ 14శాతం, ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే తాము ఉన్నత స్థాయిలో మాట్లాడతామన్నారు. గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు నేరుగా ఆయా పంచాయతీ ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు తామే చేసుకోగలుగుతున్నామని, గతంలో ఇలా నిధులు వచ్చేవి కావని వైకాపా సర్పంచులే హర్షిస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రజారంజక పాలన చేస్తున్నారని ముఖ్యమంత్రికి కితాబిచ్చారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్రం చేసుకున్న గొప్ప అదృష్టమన్నారు. అందరూ బాబుకు మద్దతుగా నిలవాలని కోరారు.

**రాజకీయాలు విడిగా మాట్లాడదాం..**

రాజకీయాలే చేయాలనుకుంటే ఇది సరైన వేదిక కాదని జెడ్పీ సభ్యులకు కాలవ సూచించారు. కావాలంటే మీరేమి చేశారో, మేమేమి చేస్తున్నామో చర్చించుకునేందుకు ప్రత్యేక సమావేశం పెట్టుకొని వాదులాడు కొందామన్నారు. అధికారులతో ఏ పని చేయించుకొంటే ప్రజలకు ఉపయోగమో వాటిపై మాట్లాడాలన్నారు. ఎంతో విలువైన కాలాన్ని ఇలా వృథా చేయడం తగదని హితవు పలికారు. అధికారులు కూడా సభ్యుల సమస్యలకు సమాధానాలు ఇవ్వాలని, కేవలం ఏదో రాసుకొచ్చి చదివితే సరిపోదని ఆగ్రహం వ్యక్తపరిచారు. సభలో సభ్యులు హుందాగా జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.

## వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం

**అప్పులు తీసుకునే అర్హత లేకుండా...**

**రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు**

**హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ఒక్క సీజన్‌లోనే పూర్తి చేయడం తమ లక్ష్యం**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేయడం పక్కా**

**వచ్చే ఆర్థిక సంవత్సరానికి తల్లికి వందనం... అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం**

### రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని, రాష్ట్రాన్ని ఎక్కడ అప్పు తీసుకునే అర్హత లేని జాబితాలో చేర్చారని, ఆర్థిక ఇబ్బందులు వున్న ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కొనసాగిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గ కేంద్రం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏపిసూక్ష్మ నీటి సాగు పథకం కింద డ్రిప్, స్ప్రింక్లర్లు మంజూరైన రైతులకు పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ డా వి వినోద్ కుమార్‌తో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఆర్థిక మంత్రి కేశవ్ మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి వెడల్పు పనులను ఒక్క సీజన్‌లోనే పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఏపీ సూక్ష్మ నీటి సాగు పథకం కింద జిల్లా 37500హెక్టార్లు(లక్ష ఎకరాలు) లక్ష్యాన్ని ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత పాలకులు ఉమ్మడి అనంత జిల్లాకు 34000హెక్టార్లు లక్ష్యం మాత్రమే ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈరోజు విభజిత అనంత జిల్లాకు లక్ష ఎకరాలు లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడి ప్లానింగ్ కమిషన్ స్థానంలో నీతి అయోగ్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. దేశంలోనే 18రాష్ట్రాలకు ఎంతో కొంత అప్పు తీసుకొని, తిరిగి కట్టే శక్తి ఉందని, కానీ ఏపికి అప్పు తీసుకునే అర్హత లేకుండా పోయిందని నీతి అయోగ్ అధ్యయనంలో స్పష్టమైనట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని అప్పుల నుంచి గట్టెక్కించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దీపం 2కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇచ్చే పతకాన్ని అమలు చేశామని, పాఠశాలలు తెరిచేలోపు తల్లికి వందనం పేరుతో బడి పిల్లలకు రూ.15వేలు ఇస్తామని, వచ్చే ఆర్థిక సంవత్సరం అన్నదాత సుఖీభవ పతకాన్ని ప్రారంభిస్తామని మంత్రి కేశవ్ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని, ఇద్దరి విజ్ఞతతో ప్రధాని నరేంద్రమోడి సానుకూలంగా స్పందించి రాష్ట్రానికి అన్ని విధాలా ఆర్థిక సహకారం అందిస్తున్నారని కొనియాడారు. పోలవరం పూర్తికి, అమరావతి అభివృద్ధికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రైల్వే ప్రాజెక్టులపై రూ.90వేల కోట్లు, జాతీయ రహదారులపై రూ.50నుంచి 60వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని, ఇవన్ని పూర్తి అయితే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందన్నారు. విద్య ఐటి శాఖాల మంత్రి నారా లోకేశ్ కృషితో ప్రపంచంలో స్టీలు ఉత్పతి చేసే దిగ్గజ సంస్థ అర్సెల్లార్ రాష్ట్రంలో రూ.లక్ష80వేలకోట్లు పెట్టుబడులు పెడుతుందని, దీంతో 20వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. జిల్లాను హార్టీ కల్చర్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామన్నారు. ఉరవకొండ తాగునీటి సమస్య పరిష్కారానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ తన వంతు సహకారం అందంచాలని, ఇందులో భాగంగా మైక్రో హీటర్ బెడ్ల ఏర్పాటుకు రూ.60లక్షలు ఎంపీ నిధులు మంజూరు చేసినట్లు కొనియాడారు. ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ 2014-19మద్య 80వేల హెక్టార్లరో డ్రిప్ పరికరాలు మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కేవలం 40వేల హెక్టార్లకు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని కితాబిచ్చారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి కేశవ్ ఇచ్చిన మార్గదర్శకంలో డ్రిప్, స్ప్రింక్లర్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆర్థిక మంత్రి కేశవ్ పచ్చ జెండా ఊపి డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం రైతులకు మంత్రి కేశవ్, ఎంపీ అంబికా లక్షినారాయణ, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పరికరాలను పంపిణీ చేశారు. అంతకు మునుపు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం వద్ద మహనీయుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, ఏపిడి ఫిరోజ్ ఖాన్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, తహశీల్దారు ఎస్ మహబూబ్ బాషా, ఎంపిడిఓ రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ నాయకులు విజయభాస్కర్, దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, జంగడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ వైస్ ఎంపిపి పెద్దకొట్ల రాజేశ్, నెట్టం రాంబాబు, చంద్రబోస్, తిమ్మప్ప, ఇంద్రావతి సుధాకర్, రామకృష్ణ, శంకరసుదర్శన్, నిమ్మల ప్రసాద్, ప్యారం కేశవనంద, మాజీ ఎంపిటిసి సుంకన్న, పంచాయతి వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజినేయులు, వేల్పుల వాసు, తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం ద్విచక్ర వాహనాలు మరియు మోటార్ కార్లు డ్రైవర్లకు అవగాహనా సదస్సు ఏర్పాటును మోటార్ వాహనాల అధికారి వై విశ్వనాథ రెడ్డి, ఎంవిఐ ఆఫీస్ రాయదుర్గం నందు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించక పోవడం వలన జరిగే మోటార్ సైకిల్ ప్రమాదాల్లో చాలావరకు తలకు గాయం అవ్వడం వలన చనిపోవడం జరుగుతోంది. మీ కుటుంబాన్ని మీ శ్రేయస్సును భద్రతను దృష్టిలో పెట్టుకొని తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని తెలిపారు. అంతే కాకుండ హెల్మెట్ ధరించని యెడల కొత్త చట్టల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేయబడును మరియు జరిమానా కట్టవలసి యుండును. కార్ నడిపేవాళ్లు తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ధరించని యెడల ఆక్సిడెంట్ జరిగితే తలభాగం పగిలి ప్రాణాలు పొయ్యేప్రమాదం వుంది అని తెలిపారు. అంతే కాకుండా ఇన్సూరెన్సు లేకుండా వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ అదేవిధంగా తప్పనిసరిగా వాహనమునకు ఇన్సూరెన్సు చేపించుకోవాలని కోరారు.

## నక్కలపల్లి, శిర్పి గ్రామాలలో పశువైద్య శిబిరాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నక్కలపల్లి గ్రామం నందు పశువైద్య శిబిరం నిర్వహించి, పశువులకు, గొర్రెలకు మేకలకు నట్టల మందులు, మినరల్ మిక్చర్ ఉచితంగా తాపీ, పంపిణీ చేయడం జరిగింది. శీర్పి గ్రామంలో డాక్టర్ స్రవంతి పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నక్కలపల్లి సర్పంచ్ రామి రెడ్డి, టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి అర్జున్ రెడ్డి, శశి కుమార్ చౌదరి మొదలగువారు పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-209, చికిత్స చేసిన గొడ్డు మోతు పశువుల సంఖ్య-26, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-10, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-22, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-166 దూడల సంఖ్య-22 గొర్రెలు మరియు మేకల సంఖ్య-297, వ్యా ధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-146, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-74. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ, పశు సంపద కలిగిన రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

కల్పించి, శిక్షణ అనతరం ఉపాది అవకాశములు కల్పించటం జరుగుతుం దన్నారు. నిరుద్యోగ యువ తకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మడ కశిర, కదిరి, పెనుకొండ, బుక్కపట్నం, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల,ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాల ధర్మవరం, యూత్ ట్రైనింగ్ సెంటర్ రామగిరి నందు శిక్షణ తరగతులు ఏర్పటు చేయ టం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు జిల్లా నైపుణ్య అభివృద్ధి ద్వారా జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో జాబ్ మేళాలు నిర్వహించటం జరుగుతందని,పార్లమెంట్ నియోజక వర్గంలో నైపుణ్యా కళాశాల ఏర్పాటు చేసి శిక్షణలు ఇవ్వటం జరుగు తుందని, శిక్షణలో భోజనం వసతులు కల్పించి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిం చటం జరుగుతుందన్నారు. ఎపిఎస్ఎస్ డిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యం అభివృద్ధి సంస్థ యొక్క ట్రైనర్లు, న్యాక్, మరియు ఫ్రీలన్సర్స్ ద్వారా శిక్షణలు ఇవ్వటం జరుగుతుందని, వారి యొక్క రంగాలలో నిస్నాతులైన వారిని తీసుకోవటం జరుగుతుంద న్నారు.జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలో శిక్షణలు కల్పించటం జరుగుతుందన్నారు.అలాగే పీఎం విశ్వకర్మ పథకం క్రింద జిల్లాలోని అర్హత కలిగిన 18 రకాల కార్మికులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపున్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఉపాధి కార్యాలయం ద్వారా జిల్లాలో జరిగే జాబ్మేళాలను ఉద్యోగ యువత సద్వినియోగ పరుచుకోవాలని ,స్కిల్ హబ్ లలో జరిగే ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగ పరుచుకోవాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలో నర్సింగ్ చదివిన వారికి స్కిల్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం పేరుతో సౌదీ అరేబియాలో ఉద్యోగ అవకాశములు కల్పిస్తున్నామ న్నారు. అర్హత కలిగిన వారికి జర్మన్ లాంగ్వేజ్ పై ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి వారికీ జెర్మనీ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, అలాగే జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రస్తుతం ఉన్నటువంటి యువతకు ఉపయోగపడే ఫ్యూచర్ స్కిల్స్ పై శిక్షలు ప్రారంభించటం జరుగుతుందన్నారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవిస్వర్ణోత్సవాలు

### కుంభాభిషేకం నూతన రాజగోపుర ప్రతిష్టాపనం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలో సుమారు 50 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 16, 1975 సంవత్సరం ఆర్యవైశ్య కుల దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగిం ది. బెలుగుప్పలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రతిష్ట కాకముందు బెలుగుప్ప గ్రామంలో నివసించే 50ఆర్యవైశ్యుల కుటుంబంలో ఒక మూడు కుటుంబాలు మాత్రమే ఆర్థికంగా ఉండేవారు కానీ అమ్మవారి ప్రతిష్ట తర్వాత ఆర్యవైశ్యులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందారు. ఆనాడు వారు ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం ఒక చేతిలో చిలుక మరొక చేతిలో అభయ హస్తంతో బెలుగుప్ప మహిళా మాతలు దీర్ఘసుమంగలీలుగా ఉండాలని ఆశీర్వదిస్తూ ఉండటం, కోరిన కోరికలు తీర్చే దేవతగా వెలుగొం దడం ఇది నిజం. మీకు వీలైతే మనస్ఫూర్తిగా అమ్మవారిని ధ్యానించి మీ కోరికలను అమ్మవారికి చెప్పండి కోరిక తీరిన తర్వాత బెలుగుప్పలోని వాసవీ అమ్మవారిని దర్శించండి. అంతేకాదు శివ కేశవులు ప్రతిష్టించబడిన ప్రదేశం స్వస్తిశ్రీ శాలివాహన గత శఖ 1946 శిశిర ఋతువు క్రోధినామ సంవత్సర మాఘ శుద్ధ తదియ ఫిబ్రవరి 1వ తేదీ నుండి శనివారం నుండి మాఘ శుద్ధ షష్టి మూడవ తేదీ సోమవారం వరకు బెలుగుప్ప గ్రామంలో జరుగు రాజగో పుర మహా కుంభాభిషేకం, రాజగోపుర ప్రతిష్టాపన మరియు శ్రీ వాసవీ కన్యకా పర మేశ్వరి దేవి స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమం వివరాలు క్రోధినామ సంవత్సర మాఘ శుద్ధ తదియ 1వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 8:30 ని"ప్రార్థనలు, గణపతి పూజ, కృచ్చ రణము, నాంది సమా రాధన, పుణ్యహావాచ నం, మహా సంకల్పం, ఋ త్విక్ గర్వనం, మధుపర్కం, బ్రహ్మకూ ర్చ హెూమం, జీర్ణ అష్ట బంధ హెూమం, అష్ట బంధ శుద్ధి, అష్ట బంధ లేపన, బింబశుద్ధి హెూమం, మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం సాయంత్రం విమాన కలశ శుద్ధి విమాన కళశ హెూమం ఆదివాసహెూమం, వాస్తు హెూమం, రాక్షోఘ్న హెూ మం నవ చండి పారాయణం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం, క్రోధినామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి రెండవ తేదీ ఆదివారం ఉదయం 7:30 గంటలకు ఆదివాసహెూమం ప్రతిష్ట హెూమం ఉదయం 10 గంటలకు బెలుగుప్ప ఆర్యవైశ్య ఆడపడుచుల కు వడి బియ్యం కార్యక్రమం 10:05 నిమిషాలకు శుభ మీనలగ్నం నందు రాజగోపుర ప్రతిష్ట 11: 10 నిమిషాలకు కన్యకా పరమేశ్వరి గోపుర కళశ ప్రతిష్ట, తత్వ హెూమం కళాహెూమం మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం, మధ్యాహ్నం 3 గంటలకు వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవ విగ్రహం బెలుగుప్ప పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడును. సాయంత్రం 5:30 నిమిషాలకు తత్వ హెూ మము కళాహెూమము శాంతిహెూమము ప్రాయశ్చిత్త హెూమము చండి పారాయణ నవార్ణవజప, రాజోపచార పూజ, అగ్ని జననం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించబడునని ఆర్యవైశ్య సంఘ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధి విద్య కోర్సులలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వృత్తి విద్య కోర్సు లలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని జిల్లా వృత్తి విద్య అధికారి వెంకట రమణ నాయక్ అన్నారు. అనంతపురం నగరంలోని స్థానిక ఒకేషనల్ జూనియర్ కళాశాలలో టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ అవగాహన కార్యక్రమం జరిగినది . కళాశాల ప్రిన్సిపాల్ వి. గురు ప్రసాద్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి ఆర్‌డిఎస్‌డి ఈ ట్రైనింగ్ అధికారి బి అప్పా రావు వృత్తి విద్య సాధారణ విద్య కంటే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకో వాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమములో అనంతపురం జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఒకేషనల్ జూనియర్ లెక్చరర్స్, ఎన్ఎస్ఎస్ అధికారి జె శివప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి నిధులివ్వండి

మొదటి పేజీ తరువాయి

ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు త్రాగునీటి పైప్ లైన్స్ ఏర్పాటు గురించి చర్చించారు. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్ల క్లియరెన్స్, వేపచెర్ల – గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందన్నారు. జలజీవన్ పథకం కింద పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు మండలంలోని 25గ్రామాలకు, అనంతపురం రూరల్ మండలంలోని 23గ్రామాలకు తాగునీరు ఇవ్వాలనే ప్రతిపాదనలో భాగంగా ఆత్మకూరు మండలానికి రూ.35కోట్లు మంజూరు చేయగా.. 28కోట్ల పనులు జరిగినట్టు వివరించారు. మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు కాకుండా వెడల్పు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తన పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరి స్తామని.. కొన్ని ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ జిల్లాలో టూరిజంకు సంబంధించిన (శాశ్వతమైన అనంతపురం) పేరుతో హెరిటేజ్ టూరిజం సర్క్యూట్, ఎకో టూరిజం సర్క్యూట్, రిలీజియస్ సర్క్యూట్, అనంతపురం క్లస్టర్, కళ్యాణదుర్గం క్లస్టర్, తాడిపత్రి క్లస్టర్ బ్రోచర్లను ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేశారు. జిల్లాలో ప్రాచీన దేవాలయాలు, కట్టడాలు వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్షేత్రస్థాయిలో రీ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ పనుల పరిశీలన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ తెలిపారు. మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పనులను డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ఉప తహసిల్దార్ పవన్ కుమార్, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు ను రీ సర్వే పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఐదు బృందాలు సమన్వయంతో విధులు నిర్వర్తిస్తున్నారని, ఒక్కో బృందం ప్రతిరోజు నిర్దేశిత 20 ఎకరాల్లో పనులు పూర్తిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రీ సర్వే పనులపై డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వే బృందాలు నిర్దేశిత లక్ష్యానికి చేరువ కావడానికి మరింత పనుల్లో మరింత పురోగతి సాధించేందుకు చురుగ్గా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సాంకేతికత పట్ల ఎలాంటి లోపాలు ఎదురైన అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు భాస్కర్, ఉల్లిగప్ప, గ్రామ సర్వేయర్లు వినోద్, ప్రశాంత్, రాజేష్, జయరాం, భాస్కర్, శ్రీరామ్, వీఆర్ఏ రవి పాల్గొన్నారు.

## దోచుకొనే వారికి దోచుకున్నంత

మొదటి పేజీ తరువాయి



ఎవరు మార్చలేని అక్రమాలను అన్ని గ్రామాలకు పాకింది ఈ వ్యవస్థను కొంతమంది స్వార్థపరులు అప్పట్లో మొదలుపెట్టారు అంచలంచెలుగా ఈ దందాకు పునాది కూడా వేశారు వీరికి తోడుగా ఇటుక బట్టి వ్యాపారస్తులు చేతులు కలపడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది ఈ వ్యాపారం మండలంలో ఉన్న ఇటుక బట్టిలకు లేఔట్లకు కావలసిన వారికి మట్టి తరలించడం మొదలుపెట్టారు ఈ పనికి అన్నింటికీ పెద్ద ఆయుధం సెల్ ఫోన్ ఎక్కడో ఉండి నడిపిస్తున్నారు ఈ వ్యాపారం. మరి కొంతమంది మేము ఏమైనా తక్కువ తిన్నామా అని హెూటల్లో ఇడ్లీలు తినే వారు కూడా ట్రక్టర్లు జెసిబిలు కొన్నారు ఆటోలు ప్యాసింజర్ లో తీసుకు వెళ్లే వాళ్లే ఇలా ఉంటే డ్రైవర్ని పెట్టుకొని కారులో వెళ్లి ఏ ప్లేస్ లో రాత్రికి ఇసుక మట్టిని తీసుకుపోవాలో తెలిసిన వాళ్లు కూడా మండలానికి దూరం గా బార్డర్లు మొదలుపెట్టారు కొన్ని నెలల క్రితం పరిగి చెరువులో రాత్రి సమయంలో అక్రమ మట్టిని తరలించేవారు అధికారులు రహస్యంగా పట్టు కోవడానికి వెళితే తప్పించుకోవటానికి అనేకమార్గాలు ఏర్పాటు చేసుకున్నా రు తిరిగి తిరిగి వారు అధికారులు వెళ్ళిపోయేవారు అయితే ఇప్పుడు చెరువులో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో కుదరడం లేదు. ఒక్కసారిగా కొన్ని రోజులు మౌనంగా ఉండి ఇలా అయితే సంపాదించడం కష్టమవు తుందేమో అని పరిగి మండలంలోని జయమంగళి పెన్నా నదిలో అమా యక నిరుపేదల భూముల్లో మట్టిని తరలించే మేధావులు ఎక్కువగా తయా రవుతున్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఆలోచన లేకుండా ప్రవేశించి యదేచ్ఛ గా తీసుకొని వెళ్ళిపోతున్నారు పట్టుబడేవి ఒకటో రెండో అయితే అధికారు లచూపుకు అందని ఇంకేదో ప్రపంచాన్ని చూస్తున్నారు ఎందుకంటే అం దరి ప్రపంచలు ఒకే సైజులో ఉండవు కానుక. వీరికి తోడుగా నీడగా అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు సన్నిహితంగా ఉండడం గమనార్హం.

## బాహ్య పరాన్న జీవుల మందును పశువులకు పిచికారి చేసిన వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసులు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని మరుట్ల 1 కాలనీలో గురువారం నాడు పశుసంవార్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాహ్య పరాన్న జీవుల నిర్మూలన ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించి, బాహ్య పరాన జీవుల మందును పశువులకు పిచికారి చేపిం చారు. ఈ బాహ్య పరాన్న జీవుల వల్ల పశువులలో అనేమియా, ఎదకు రాకపోవడం, చూడి కట్టకపోవడం, బరువు తగ్గిపోవడం, దూడల్లో ఎదుగు దల లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయని రైతులకు అవగాహన కల్పించారు. కాబట్టి పాడి రైతులందరూ ఈ బాహ్య పరాన్న జీవుల నిర్మూలన మందును అన్ని పశువులకు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో పెద్ద పశువులకు నట్టల నివారణలు 157, దూడలలో 65, సాధారణ చికిత్సలు 57, గర్భ నిర్ధారణలు 19, మొత్తం 51 మంది రైతులు లబ్ధి పొందినారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డాక్టర్ శ్రీనివాసులు, ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి, ఏ హెచ్ ఏలు దామోదర్, యశోద, భవాని, రఘు వర్ధన్, విర్బక్ కంపెనీ ప్రతినిధి నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీపతి రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన ఆర్డిఓ కేశవ నాయుడు, డిఆర్ఓ మలోల



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం గుట్టుకూరు గ్రామ పంచాయితీ కి చెందిన లక్ష్మీపతి రెడ్డి (45) భౌతికా యానికి గురువారం ఆర్డిఓ కేశవ నాయుడు నివాళులు అర్పిం చారు. ఇతను కళ్యాణ్ దుర్గం ఆర్డీవో ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామ పరిధిలోని నరసమ్మ గుడి సమీపం లో ఉన్న తోటలో లక్ష్మీపతి రెడ్డి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని సమీప బంధువులు తెలిపారు. లక్ష్మీపతి రెడ్డి అంత్యక్రియలు గురువారం వారి స్వగృహం గుటుకూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ కేశవ నాయుడు, డిఆర్ఓ మలోల హాజరై నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండల రీ సర్వే తహశీల్దార్ ప్రసాద్, గోటుకూరు వీఆర్వో, కూడేరు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యుత్‌శాఖలో డిప్యుటేషన్ల కలకలం..



Memo.No.SE/O/SSS/EE-T/PO/JAO/ADM/D.No. 29 /2024, dated: 27-01-2025.

Sub : Estt., - APSPDCL – Operation Circle, Puttaparthy – Certain Staff working at parent circle (Anantapuramu) even after bifurcation – Further Instructions – Issued – Reg.

Ref : Lr.No.SE/O/PTP/EE-T/AO(Fin)/PO(ADM)/D.No.01/2025, dt.10.01.2025

-o0o-

In the above reference, it is already informed to relive the employees those who are working on deputation/working instructions at Parent Circle even after bifurcation also, but till now they are not joined at their original places.

Further, it is instructed that the following staff those who are working on deputation/working instructions at Parent Circle have to be joined for duties at their original places before 1st Feb/2025, if not salaries for the month of Feb/2025 will not be claimed.

| Sl. No. | ID.No. | Name | Designation | Place of Posting | Working at on Deputation/ working instructions |
|---|---|---|---|---|---|
| 01. | 16179 | A.Khadar Basha | SLI | O/R/Hindupur | Construction/ Anantapuramu |
| 02. | 6389 | A.Sreenivasulu | SLI | Opn/Parigi | Construction/ Anantapuramu |
| 03. | 16798 | R.Baba Fakruddin | LI | Opn/Amarapuram | D.6/Anantapuramu |
| 04. | 16686 | B.Chenna Reddy | LI | Opn/Roddam | Dist.Stores/Anantapuramu |
| 05. | 18695 | B.Manjula | Jr.Engineer | Opn/Penukonda | Circle Office/Anantapuramu |
| 06. | 16763 | C.Bala Raju | LI | Opn/Amadaguru | Opn/Gooty |
| 07. | 16453 | P.Y.Robert Ratna Kumar | LI | Opn/O.D.Cheruvu | Dist.Stores/Anantapuramu |
| 08. | 16121 | T.Usha Bai | Sr.Asst., | ERO/Dharmavaram | Sub-ERO/R/E/Anantapuramu |
| 09. | 19701 | P.Subhashini | Jr.Asst., | ERO/Dharmavaram | ERO/R/W/Anantapuramu |

SUPERINTENDING ENGINEER,
OPERATION :: SRI SATYA SAI,
PUTTAPARTHY.

To
Sri/Smt______ through______
Copy to the Superintending Engineer/Operation/Anantapuramu.
Copy to:
The Executive Engineer/Operation/Hindupur
The Executive Engineer/Operation/Kadiri
The Asst.Accounts Officer/ERO/Dharmavaram
They are informed as not to claim the salaries of the above incumbents if they are not joined on or before 1st Feb/2025
Copy to the Stock file.

**అనంతపురం మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖలో డిప్యూటేషన్లు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పుడు విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో ఇదే హాట్ టాపిక్. సత్య సాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ ఈనెల 27న సత్యసాయి జిల్లా నుండి అనంతపురం జిల్లాలో డిప్యూటేషన్ లో పని చేస్తున్న వివిధ హోదాల్లో కొందరికి మాత్రమే డిప్యూటేషన్ ఆర్డర్స్ క్యాన్సిల్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ జాయిన్ కానీ పక్షాన జీతాలు చెల్లించమని ఆర్డర్ కాపీ 9 మందికి మాత్రమే జారీ చేశారు. కానీ ఇంకా చాలామంది ఉన్నట్టు సమాచారం. ఉదాహరణకు డి3 అనంతపురంలో పనిచేస్తున్న ఫోర్ మెన్ హిందూ పురంలో పనిచేస్తున్నాడు. సికేపల్లి హెడ్ క్వార్టర్ లో ఉన్న ఒక ఎస్ ఎల్ ఐ అనంతపురం డి5 సెక్షన్ లో పని చేస్తున్నాడు. ఎంఆర్‌టి హిందూపురం హెడ్ క్వార్టర్‌లో ఉన్న ఒక ఎల్.ఐ, గుంతకల్లులో పనిచేస్తున్నాడు. కదిరి ఎల్టి మీటర్స్‌లో ఉన్న ఒక ఎల్ఐ గుంతకల్ ఎల్టి మీటర్స్ లో పనిచేస్తున్నా డు. ప్రోవిషియల్ క్యాడర్లో, ఓ ఎంఎం కేడర్లో, ఇంజనీరింగ్ క్యాడర్‌లో ఇంకా చాలామంది ఉన్నారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిని సత్యసాయి జిల్లా, అనంత పురం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్‌క్షుణ్ణంగా పరిశీలించి డిప్యూటేషన్ క్యాన్సల్ చేసి వారి వారి జిల్లాలకు పంపియాలని ఉద్యోగులు వివిధ క్యాడర్ ఉద్యోగులు కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించాలి

మొదటి, రెండవ ర్యాంకులు వచ్చిన వారికి ఫ్లైట్ జర్నీ సౌకర్యం కల్పిస్తాం... సీఎం చంద్రబాబు దగ్గరికి తీసుకెళతాం

ఉరవకొండలోని జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా బాగా చదవాలని రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆకాంక్షించారు. గురువారం మధ్యాహ్నం ఉరవకొండ పట్టణంలోని పాత పేటలో ఉన్న జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. . ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాల విద్యార్థులు వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మొదటి, రెండవ ర్యాంకులు సాధించాలని, ర్యాంకులు సాధించిన వారికి ఫ్లైట్ జర్నీ సౌకర్యం కల్పిస్తామని, సీఎం చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకెళ్లి అభినందిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రితో విద్యార్థులు కరాచలనం చేసేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని పుల్లంపల్లి ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు పాటిల్ జయరాం రెడ్డి ~~ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వ ర్ధంతి వేడుకలు ఘనంగా~~ గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్టీలు జయ రాం రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాళ్ళ తో అహింసతోనే శాంతి మంత్రంతోనే మహాత్మా గాంధీ పోరాడి మన భారతదేశానికి స్వాతంత్రం తెచ్చే విధంగా కృషి చేశాడని కొనియాడారు. బ్రిటిష్ వాళ్లు మహాత్మా గాంధీతో పాటు భారతదేశ స్వతంత్ర సమరయోధులను జైలలో పెట్టి ఎంతో హింసించిన వారు మాత్రం శాంతి యుతంగానే వందేమాతరం అంటూ మంచితనముతోనూ శాంతముతోను అహింసతోను తెల్లదొరలను పారిపోయే విధంగా చేశారన్నారు. ఈరోజు మనము స్వాతంత్ర పౌరులుగా ప్రజారాజ్యంలో ఉన్నామంటే ఆనాడు మహాత్మా గాంధీ చూపిన చొరవతోనే మనం ఆనందముగా ఉన్నామన్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, చైర్మన్ హనుమంత రెడ్డి, మెంబర్ ప్రభాకర్ రెడ్డి, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









## నీతి నిజాయితీలకు మారుపేరు ఎంపీడీఓ నిర్మలా కుమారి

ఆత్మీయత అనురాగాలకు మారుపేరు ఎంపీడీఓ నిర్మలా కుమారి

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల ఎంపీడీఓ గా పని చేస్తున్న నిర్మలా కుమారి నీతి,నిజాయితీలకు మారుపేరుగా చెప్పుకోవచ్చు. ఆత్మీయత, అనురాగాలకు మారుపేరుగా శింగనమల మండలంలో ఎంపీడీఓ నిర్మలా కుమారి పేరు తెచ్చుకున్నారు. మండలంలో పలు సమస్యలపై ఎంపీడీఓ కార్యాలయం నకు ఎంపీడీఓను కలవడానికి వచ్చిన వారిని ఆత్మీయతగా మాట్లాడిస్తూ అందరిని అన్న,అమ్మ అని ఆత్మీయతగా పిలుస్తూ వారి సమస్యలు వినడంతో పాటు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటూ ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ఎన్నో ఓడిదుడుకులను తట్టూకుంటూ తన ఉద్యోగం లా ఏ చిన్నపాటి మచ్చ లేకుండా నేడు పదవి విరమణ తీసుకుంటున్నారు.ఇక పూర్తి వివరాలోకి వస్తే నిర్మలా కుమారి తాడిపత్రిలో బీ.దొరస్వామి, సుగుణమ్మలకు 29-05-1965 సంవత్సరంలో జన్మించారు. బీఎస్సీ,బీఈడీ వరకు చదువు కున్నారు. ఎంపీడీఓ నిర్మలా కుమారి భర్త పి.రంగనాయకులు విద్యుత్ శాఖలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు.వీరికి ఒక కుమార్తె అపర్ణ ఎంఎస్ఈ,బీఈడీ ఈన్నత చదువులు చదివించారు. ముఖ్యంగా ఎంపీడీఓ నిర్మలా కుమారి మొదటగా నార్పల మండలంలోని గూగూడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం చేరారు. గూగుడు జెడ్పీహెచ్ఎస్‌లో 1987లో ఉద్యోగంలో చేరారు.అనంతరం పెద్దపప్పూరు,అనంతపురం రూరల్ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేయడం జరిగింది.తదనంతపురం అనంతపురం జిల్లా పరిషత్తులో జూనియర్ అసిస్టెంట్ గాను,సీనియర్ అసిస్టెంట్ గాను పనిచేశారు.జిల్లా పరిషత్ లో సూపరింటెండ్‌గా పర్యవేక్షకులుగా పనిచేయడం జరిగింది.2020 సంవత్సరం లో పుట్లూరు మండల ఎంపీడీఓ గా తన బాధ్యతలు స్వీకరించారు. అక్కడ నుంచి శింగనమల మండలానికి 2021న ఎంపీడీఓ గా వచ్చి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.31-01-2025న శుక్రవారం తాను పదవి విరమణ చేస్తున్నారు.అయితే నిర్మలా కుమారి ఉద్యోగ విషయానికొస్తే ఎక్కడ పని చేసినా కూడా తాను పనిలో నిమగ్నం కావడంతో పాటు నీతి,నిజాయితీగా పనిచేస్తూ ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారు. పనిలో నిబద్ధతగా పనిచేయ డంతో ఎంపీడీఓ నిర్మలా కుమారి ఎన్నో మార్లు అనంతపురం జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓ గా పలువురు కలెక్టర్లతో ఉత్తమ అవార్డు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను ముందు ఉండి ప్రజలకు తెలియజేయడం, అమలు చేయడంలో ఎంపిడిఓ నిర్మలా కుమారి ముందు వరుసలో వుంటారు.ఎ మండలంలో పనిచేసిన ఆ మండలంలో మంచి పేరు తెచ్చుకుంటారు.తమ ఆఫీస్ సిబ్బందిని కూడా ఎంతో ఆత్మీయతగా మాట్లాడటం తన కుటుంబసభ్యులాగాచుసుకుంటూ అందరి ఆత్మీయతను సంపాదించుకున్నారు.

## అధికారంలో ఉన్నాం..

## మాకెలాంటి అనుమతులు అవసరం లేదు !

- వ్యవసాయ భూమిలో రాచానుపల్లి పంచాయతీ టిడిపి నాయకుల వెంచర్
- రైతు నుంచి ఎకరా భూమిని కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం
- ల్యాండ్ కన్వర్షన్, అహుడా , పంచాయితీ అనుమతులు లేకుండానే పాట్ల విక్రయాలు
- సెంటు రూ.2.50 లక్షల నుంచి రూ.3లక్షల చొప్పున విక్రయాలు
- ఇప్పటికే పలువురు కస్టమర్లతో అడ్వాన్స్‌లు తీసుకుని ప్లాట్లు బుకింగ్
- మాకు యువనేత అండ, అనుమతి ఉందంటున్న టిడిపి నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

మా పార్టీ అధికారంలో ఉంది... మా యువనేత అనుమతి, అండ ఉంది. మాకు ఇంకెమి అనుమతులు అవసరము లేదు.. నిబంధనలు పట్టించు కోము.. సంపాదనే ముఖ్యమన్న రీతిలో అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి పంచాయితీలో కొందరు టిడిపి నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యవసాయ భూమిలోనే ప్లాట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపారు. రాచానుపల్లి పంచాయితీలోని సంసిద్ స్కూల్ సమీపంలో సర్వే నెం. 22-2లో దాదాపు ఎకరా వ్యవసాయ పట్టా భూమిని ఓ రైతు నుంచి అదే పంచాయితీకి చెందిన ముగ్గురు టిడిపి నాయకులు పార్ట్‌నర్స్‌గా ఏర్పడి కొనుగోలు చేశారు. ఈ కొనుగోలు చేసిన భూమిలో టిడిపి నాయకులు వెంచరు వేసి ప్లాట్లు విభజించాలంటే తొలుత ప్రభుత్వ నిబంధనాల ప్రకారం వ్యవసాయ భూమిని... వ్యవసాయతేర భూమిగా (కమర్షియల్ ల్యాండ్ కన్వర్షన్) రెవిన్యూ అధికారులకు ధరఖాస్తు చేసుకుని మార్చుకోవాలి.. ఆ తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచరులో ప్లాట్లు వేయడానికి పంచాయితీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఆ తర్వాత వెంచరు స్థలానికి అహుడా అనుమతి పొందాలి. ఇంత వరకు టిడిపి నాయకులు వ్యవసాయ భూమిలో వేసిన వెంచరుకు ఎలాంటి అనుమతులు లేవు. కాని అధికారంలో మా పార్టీ ఉంది. మాకు యువ నేత అండ ఉందనే భరోసాతో నిబంధనలు, అనుమతులు రాకముందే టిడిపి నాయకులు వ్యవసాయ భూమిలో జెసిబిలు పెట్టి చదును చేయించి ప్లాట్లుగా విభిజించి హద్దులు ఏర్పాటు చేసి వెంచరు చుట్టూ స్తంభాలు,కంచె ఏర్పాటు చేయడం విశేషం.

### అనుమతులు రాకుండానే పలువురు కస్టమర్లతో అడ్వాన్స్‌లు తీసుకుని ప్లాట్ల బుకింగ్

రాచానుపల్లి పంచాయితీలోని సర్వే నెం. 22-2లో స్థానిక టిడిపి నాయకులు కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని చదును చేసిన తరువాత ఆ భూమిలో మొత్తం 22 ప్లాట్లు ఏర్పాటు చేశారు. ఇందులో ఒక్కొ ప్లాట్ ఒక్కొ విస్తీర్ణం ఉండేలా ప్లాట్లను విభజించారు. ఈ వెంచరులో పాట్లు 2.48 సెంట్ల విస్తీర్ణం నుంచి 6.44 సెంట్ల విస్తీర్ణం వరకు ప్లాట్లుగా విభజించి ఒక్క సెంటు రూ. 2.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారు. టిడిపి నాయకులు నిబంధనలు, అనుమతులు రాకుండానే వెంచరుకు ప్రత్యేక నగర్ ఏర్పాటు చేసి కరపత్రాలు ముద్రించి.. ప్రచారం నిర్వహించి... పలువురు కస్టమర్లతో అడ్వాన్సులు తీసుకుని ప్లాట్లు బుకింగ్ చేసినట్లు సమాచారం. టిడిపి యువ నేత అండతోనే ఇంతా ధైర్యంగా రాచానుపల్లిలోని కొందరు టిడిపి నాయకులు వ్యవసాయ భూమిలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుపుతున్నారని..ఈ వెంచర్ జోలికి వెళ్లవద్దని అక్కడి నుంచే స్థానిక రెవిన్యూ, పంచాయితీ అధికారులకు ఫోన్ చేయించినట్లు సమాచారం. అయితే ఒక సాధారణ రైతు లేదా ప్రజలు కాని పట్టాదారు పాసుపుస్తకం కాని, తన ఇంటి స్థలంకు పంచాయితీ అప్రువల్ కోసం అనుమతులు ఇవ్వాలంటే సవాలక్ష కారణాలు చెప్పి కార్యాలయాలు చుట్టు తిప్పుకునే రెవిన్యూ, పంచాయితీ అధికారులు ఇక్కడ మాత్రం ఎలాంటి అనుమతులు లేకున్నా ముందుగానే టిడిపి నాయకులు దర్జాగా వ్యవసాయ భూమిలోనే వెంచరు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా చూసి,చూడనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. అయితే ఈ వెంచరుకు సంబంధించి ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు ఉన్నాయా అనే అంశంపై విఆర్వోను,తహశీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నిస్తే వారు స్పందించలేదు.

### నోటిసులు అందచేశాం : మహమ్మద్ రఫీ, పంచాయితీ కార్యదర్శి, రాచానుపల్లి

రాచానుపల్లి పంచాయితీలోని సర్వే నెం. 22-2లో పంచాయితీ అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిని చదును చేసి కొందరు వెంచరు వేశారు. సమాచారం తెలుసుకుని వెంచరు వేస్తున్న వారిని పంచాయతీ కార్యాలయానికి పిలిపించి నోటిసులు అందచేశాం. పంచాయితీ అనుమతి లేకుండా, ఎవరైనా వెంచరు వేసి ప్లాట్ల విక్రయాలు జరపడం నిబంధనలకు విరుద్ధం.



# మెదడులోని కణితి తొలగింపు

## - కిమ్స్ సవీరా వైద్యుల ఘన విజయం

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : మెదడులో అత్యంత సంక్లిష్ట ప్రదేశంలో 5 సెంటీమీటర్లకు పైగా ఉన్న టెంటోరియల్ మెనింజినోమా కణితిని విజయవంతంగా తొలగించి, 58 ఏళ్ల మహిళకు జీవితం అందించిన కిమ్స్ సవీరా ఆసుపత్రి వైద్యుల ఘనతను మీతో పంచుకోదలచుకున్నాం. ఈ అరుదైన శస్త్రచికిత్స అనంతపురం జిల్లాలో మొదటిసారిగా నిర్వహించబడింది.

# కె.ఎం షఫీవుల్లా దాతృత్వానికి పలువురి అభినందనలు



**అనంతపురం బ్యూరో,/ విద్య మేజర్ న్యూస్ :** చిన్నారి ఆడుకునే సమయంలో వేడి నీళ్లు ఒంటి మీద పడి తీవ్ర గాయాలు పాలైన చిన్నారికి జామియా మసీదు ముతవల్లి కే.ఎం షఫీవుల్లా ఆర్థిక సాయం అందజేశారు. మూడు రోజుల క్రితం అనంతపురం పాతవురు రాణి నగర్ కు చెందిన ఎలక్ట్రిషన్ దాదా ఖలీందర్ , మొబీన దంపతుల కుమార్తె ఆఫీయా ఒంటి మీద వేడి నీళ్లు పడి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన అనంతపురం నగరం లోని హాస్పిటల్ కు తీసుకెళ్లగా వారు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. మంచి వైద్యం చేయించాలంటే దాతలు సహాయ సహకారాలు అందించాలని కోంగా రాష్ట్ర ముతవల్లిల అధ్యక్షుడు కె.ఎం షకీల్ షఫీ సూచన మేరకు వారి తండ్రి అల్ హాజ్ షఫీవుల్లా , సీనియర్ అడ్వకేట్ రెహమాన్ సాబ్ చేతుల మీదుగా గురువారం వారి కార్యాలయంలో చిన్నారి తల్లిదండ్రులకు 25,000 రూపాయల చెక్ రూపం లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు ఎవరైనా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ అబ్బాస్, షౌకత్, జేమ్ బాషా, అంజు, జీలన్, షాబీర్, జాకిర్, బాబాజీ, నిజాం, షాకీర్, సులేమాన్ పాల్గొన్నారు.

# గీత కులాల వారు సగం లైసెన్సు ఫీజు మాత్రమే చెల్లించాలి..



పుట్టపర్తి మేజర్ న్యూస్: గీత 'కులాల వారికి సంబంధించి శ్రీ సత్యసాయి జిల్లాలో 09 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని, మిగిలిన దుకాణదారుల కంటే వీరు లైసెన్సు ఫీజు సగం మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి గోవింద నాయక్ తెలిపారు. రూ.2 లక్షలు వెచ్చించి దరఖాస్తు ఫారాన్ని తీసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న వారు సమీపంలోని ఎక్సైజ్ స్టేషన్ నందు, స్వతహాగా online (https://hpfsproject.com) ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 1. హిందూపూర్ మున్సిపాలిటీ,2. ధర్మవరం మున్సిపాలిటీ3. హిందూపూర్ రూరల్,4. చిలమతూరు మండలం,5. పెనుకొండ రూరల్,6. పుట్టపర్తి రూరల్,7. నంబులపులకుంట మండలం గౌడ్ కి ఒకటి, కదిరి మున్సిపాలిటీ గౌడా కు ఒకటి, తాడిమర్రి మండలం దుకాణాలను కేటాయించడం జరిగిందన్నారు. ఇతరత్ర వివరాల కొరకు దగ్గరలోని ఎక్సైజ్ స్టేషన్ లలో, జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన సామకోటి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన సత్యసాయి డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చూపినటువంటి మార్గం ఐకమత్యమే మహాబలం, ప్రేమే మార్గం, అనే విధంగా మన భారతదేశానికి ఆంగ్లేయలతో పోరాడి స్వాతంత్రం తెచ్చినటువంటి వ్యక్తి, అహింస అనే మార్గంలో, సత్యాగ్రహం ద్వారా పోరాటం చేసి మన భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు సయ్యద్ బాషా, వాజిద్ భాష, సామకోటి ఈశ్వరయ్య, వెంకటరాముడు, రమణ తదితరులు వీరితో పాటు ఉపాధ్యాయులు , అధికారులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవా అవా ర్డు గణతంత్ర దినోత్సవం రోజు ఉత్తమ సేవా అవార్డులు స్వీకరించిన ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, టెక్నికల్ సిబ్బంది గంగాధర్ ను భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవాళ్ళతో కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను సైతం ప్రజలకు అందుబాటులోకి తెస్తూ ఉన్నత సేవలు అందించిన ఎంపీడీవో రఘునాథ గుప్తా, ఉపాధి సిబ్బంది గంగాధర్ లతో పాటు ఇరువురు ఉన్నారని, అవార్డు స్వీకరణతో వారిపై మరింత బాధ్యత పెరిగిందని పలువురు పేర్కొన్నారు. కన్వీనర్ వేమ నారాయణ. సీనియర్ నాయకులు పీట్ల ఆంజనేయులు. కేసీ వెంకటనారాయణ, రఘునాథ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గణేష్ నాయక్, రామాంజనేయ లు , భయ్యా రెడ్డి, శంకర, వేమయ్య పాల్గొన్నారు.

# చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నందరాజన పల్లి గ్రామంలోని చెక్ పోస్ట్ ను గురువారం ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో కొందరు ఇసుక దళారులు సువర్ణముఖి వంకలో అక్రమార్జనే లక్ష్యంగా ఇతర రాష్ట్రాలకు ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి రావడంతో నందరాజనపల్లి మరియు కదిరేపల్లి గ్రామంలో ఇటీవల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో నందరాజన పల్లి గ్రామం చెక్ పోస్ట్ వద్ద అక్రమ ఇసుక రవాణాపై అక్కడ విధుల్లో ఉన్న గ్రామ నౌకరును అడిగి తెలుసుకున్నారు. ఇండెంట్ లేకుండా ఇసుక రవాణా చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఇరిగేపల్లి గ్రామ సచివాలయం చేరుకుని సిబ్బంది పనితీరుపై విచారణ చేసి రికార్డులను పరిశీలించారు. ఆధార్ కేంద్రాన్ని మూసివేయడంతో మండల ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆర్డీవో దృష్టికి సమస్యను ప్రజలు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పారదర్శకంగా ఇసుకను వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆన్ లైన్ ద్వారా ఇసుక కావలసినవారు ఇండెంట్ తీసుకొని ఇంటి నిర్మాణానికి తోలుకోవాల్సి ఉంటుందన్నారు.అనంతరం సామాజిక భద్రత పింఛన్లను సెక్రటరీలు లబ్ధిదారులను అందరినీ ఒక చోటికి పిలిపించుకొని పింఛన్ బట్వాడా చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటింటికి వెళ్లి తెల్లవారకముందే ఇంటి గడప వద్దకే అధికారులు వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు బట్వాడా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, తహసిల్దార్ సుబ్బారావు, వీఆర్వోలు వరలక్ష్మి, నరసింహమూర్తి,ఆర్. ఐ. చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి : డిఆర్ఓ




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో జరగనున్న ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లా రెవెన్యూ అధికారి విజయసారథి ఆదేశించారు. మార్చి 1నుండి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో 12 శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 1న ఒకరోజు జరిగే నైతిక విలువలు పరీక్షకు మొదటి సంవత్సరం విద్యార్థులు 13132 మంది 115 కేంద్రాలకు హాజరుతున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం1వరకు జరుగుతుందని,అలాగే ఫిబ్రవరి 3న పర్యావరణ పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులు 13115 మంది ఇవే కేంద్రాల్లో పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు.రెండవ విడత లో ఫిబ్రవరి 05 నుండి 20 వరకు 20 కేంద్రాలలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 2680 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 20 వరకు జనరల్ ప్రాక్టికల్ కు రెండవ సంవత్సరం విద్యార్థులు మాత్రమే దాదాపుగా 5749 మంది 47 కేంద్రాల్లో హాజరవుతున్నట్లు తెలిపారు. వృత్తి విద్య ( ఒకేషనల్ కోర్స్) ట్రేడ్ పరీక్షకు 991 మంది విద్యార్థులు 28 కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. ప్రశ్న పత్రాలను ఆయా పోలీస్ స్టేషన్లలో భద్రపరచాలన్నారు. నిర్దేశించిన సమయానికి విద్యార్థులు కచ్చితంగా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సి ఉంటుందని, గైర్హాజరైన విద్యార్థులను "నాట్ క్వాలిఫైడ్ " గా పరిగణించబడతారన్నారు. మునిసిపల్, పంచాయతీ పరిధిలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద ఆయా శాఖల అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రానికి హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయానికి చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ యధావిధిగా జరిగే ప్రక్రియను ఇంటర్ పరీక్షల నిర్వహణను ప్రభుత్వ నియమ నిబంధన మేరకు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో రోడ్డు నిర్మాణం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో ఎన్నో ఏళ్ల రోడ్డు నిర్మాణపు కల పూర్తయిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని బిసలమనేంపల్లి పంచాయతీ వెంకటాపురం, ఓబులాపురం గ్రామాలకు దశాబ్దాల తరబడి రోడ్డు మార్గం లేక గ్రామంలో ఉన్న ప్రజలు అవసరాల నిమిత్తం బడికి వెళ్లే విద్యార్థులు కానివ్వండి, వృద్దులు, వికలాంగులు, గర్భవతులు ఆసుపత్రి కి వెళ్ళాలి అంటే అనేక ఇబ్బందులు పడే వారని, 108ప్రభుత్వ అంబులెన్స్ కూడా రోడ్డు మార్గంలో వచ్చే దానికి ఇబ్బంది పడేవారని, ఆసుపత్రికి వెళ్ళాలి అంటే గ్రామాలకు ఎటువంటి వాహన సదుపాయాలు లేవు, వర్షాకాలం సమయంలో బురదమాయంతో, రోడ్డు అంతా వర్షపు నీరు అంతా మార్గం మధ్యం లో నిండి ఉండేదని, అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి ఉండేది, రోజు వారి కూలీలకు గ్రామ ప్రజలు, విద్యార్థులు సుమారుగా 300 మంది రోడ్డు మార్గంలో వెళ్లేవారు, గ్రామ ప్రజల ఇబ్బందులు ఎన్నికల ప్రచారంలో తెలుసుకొని గతంలో 2014, 2019 సమయంలో నందమూరి బాలకృష్ణ హిందూపురం శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత గ్రామాలకు తారు రోడ్డు నిర్మినం కోసం, గ్రామ ప్రజల విన్నపించుకోగా గతంలో సుమారుగా రూ.2కోట్ల60లక్షలు నిధులు కేటాయించడం జరిగింది. ఆ సమయంలో రోడ్డు పనులు 20% రోడ్డు పని ప్రారంభించడం జరిగింది. అంతలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరగడం జరిగింది. ఎన్నికల అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20% లోపు పనులు జరిగిన గుత్తేదారులకు పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అనంతరం రిటెండర్ పిలువగా, వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, గ్రామ ప్రజలు అవసరాల సౌకర్యాలు పట్టించుకోకుండా, రోడ్డు నిర్మించలేకపోవడం జరిగింది. అభివృద్ధి కుంటుపడడం జరిగింది. మరలా స్థానిక హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో గ్రామాలకు తారు రోడ్డు నిర్మిస్తామని గ్రామా ప్రజలు హామీ ఇవ్వడం జరిగింది. హామీ మేరకు కాలానుగుణంగా తారు రోడ్డు నిర్మాణం కోసం సుమారుగా మూడు కోట్ల నిధులు కేటాయించి గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన తారు రోడ్డు నిర్మించి గ్రామ ప్రజల సౌకర్యాము కోసం రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని ప్రజలు సంతోషం వ్యక్త పరచడం జరిగింది. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చేసిన మేలుకు ప్రజలంతా రుణపడి ఉంటామని ప్రతేక ధన్యవాదాలు ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి భారీ చేరిక

**-ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తయారు చేస్తాం**
**-మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం శాంతినగర్ 4వ వార్డ్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ పెద్ద లింగమయ్య, చిన్న లింగమయ్య మరియు వారి అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి.యమ్. శేఖర్ అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బిజెపి కండువా వేసి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సమావేశంలో మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, సత్య కుమార్ యాదవ్‌ను ధర్మవరం శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఈ నియోజకవర్గంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. అరాచక వాదులు, భూకబ్జాదారులు, పేద ప్రజలను భయపెట్టే వారు, సత్య కుమార్ యాదవ్ గెలిచే అవకాశం ఉండదని అనుకున్నారు. కానీ ప్రజలు ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించారు. ఆయన గెలుపుతో, చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో వైద్య ఆరోగ్య శాఖ బాధ్యతను ఆయనకు కేటాయించారని తెలిపారు. భవిష్యత్తులో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం అనేక ప్రముఖ వ్యక్తులు బిజెపిలో చేరాలని, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ



చేసిన అనేక అవినీతిని అరాచకాలను నిరసిస్తూ, వారు శుద్ధమైన రాజకీయాలను అనుసరిస్తారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ సిబ్బంది, అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్నా అహ్మద్, అంగజల రాజు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీనీ రైతులకు శిక్షణ

**తాడిమర్రి ,మేజర్ న్యూస్** తాడిమర్రి మండలంలోని శివంపల్లి గ్రామంలో గురువారం నాడు మండల వ్యవసాయ విస్తరణ అధికారి రమాదేవి ఛీని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పోలుసు పురుగు ఉధృతి చాలా ఎక్కువగా తోటల్లో చీనీ చెట్లు చనిపోతున్నాయని దీని నివారణకు రైతులు మొదట షాంపూ 5 ఎమ్మెల్యే ఒక లీటర్ నీటికి కలిపి చెట్టు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలని మరుసటి రోజు రెండు 1 ఎం ఎల్ వేప నూనె కలిపి లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలని, చీనీ తోటలో తప్పనిసరిగా కాండానికి మైలు తిట్టి సున్నం కలిపి పూత వేయాలని ఎండు కుళ్ళు వేరుకుళ్ళు ఎండలు ముదురుతున్న ఎండుకొల్లు తెగులు ఆశించి చెట్లు చనిపోయే అవకాశం ఉన్నందున, నీరు పెట్టినప్పటికీ చెట్లలో వాడు లక్షణాలు ఉండి సాధారణం కంటే ఎక్కువ పూత పిండి ఉన్నట్లయితే వేరుకుళ్ళు సోకినట్లుగా గుర్తించి చెట్టుమీద కాయలు తొలగించి యూరియా ఒక కిలోకి 100 లీ. నీటిలో కల్పి చెట్టు మీద పిచికారి చేయాలి అని చెట్టు పాదిలో



మెటలాక్సీ 25 గ్రాములు కార్బన్ డైజిన్ గ్రామం 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి పాదిని తడపాలని రైతుల అప్రమత్తంగా ఉండి పురుగు లేదా తెగులు తొలిదశలో గుర్తించి నివారణ చర్యలు చేపడితే చెట్టు చనిపోకుండా కాపాడవచ్చును ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అమరేశ్వరి రైతు సేవ అధికారులు గౌతమి విజయ్ కుమార్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శాంతినగర్కు చెందిన చిన్నబాబు అదృశ్యమైనట్టు తండ్రి దస్తగిరి టూటౌన్ పోలీ సులకు గురువారం పోలీసు లకు పిర్యాదు చేశారు. చిన్నబాబు మగ్గం నేస్తూ కుటుంబానికి చేదోడ వాదోడుగా ఉండేవాడు. బుధవా రం ఇంటి నుంచి వెళ్లిన చిన్నబాబు రాత్రి అయిన రాకపో వడంతో బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికిన కనిపించలేదు. దీం తో గురువారం దస్తగిరి తన కుమారుడు కనిపించలేదని టూటన్ పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అదృశ్యంకేసు కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## కేతిరెడ్డికాలనీలో చోరీ

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కేతిరెడ్డికాలనీలో ఓ ఇంటిలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కాలనికి చెందిన కుళ్లాయమ్మ గుజిరిలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. అయితే బుధవారంరాత్రి ఇంటిలో ఎవరు ఇంటిలో లేనిసమయంలో గుర్తుతెలియని దొంగలు ఇంటితాళాలు పగలకొట్టిలోపలికి చొరబడి మూడు తులాల బంగారం ఎత్తుకెళ్లినట్టు వారు తెలిపారు. దీంతో ఉదయం గమనించిన కుళ్లాయమ్మ ఇంటిలో దొంగతనం జరిగినట్టు బావించి టూటౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి

**- జిల్లా మలేరియా అధికారి ఓబులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మలేరియా వ్యాధి పట్టా ప్రజలకు అవగాహన పూర్తి దశలో కల్పించాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి సిబ్బంది యొక్క హాజరు పట్టికను తనిఖీ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ నిర్వహించే అన్ని రిజిస్టర్లు రికార్డులను తనిఖీ చేశారు. యాక్టివ్ సర్వే లైన్స్ పాసివ్ సర్వే లైన్స్ లో రక్తపూతలు వస్తున్నాయా, అలాగే అందులో ఏమైనా మలేరియా పాజిటివ్స్ ఉన్నాయేమో, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ను అడగడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



## సకాలంలో పన్నులను వసూలు చేయండి

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో ఇంటి, ఆస్తి పన్నులను సకాలంలో పూర్తిగా వసూళ్లు చేయాలని మున్సిపల్ ఆర్డీ విశ్వనాథ్ సూచించారు. గురువారం ధర్మవరం మున్సిపాలిటీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... మార్చిలోగా పన్నులు వసూళ్లు చేసి మున్సిపల్ అభివృ ద్ధికి కృషిచేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను కూడా ఎప్పకప్పుడు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్, స్మశాన వాటిక, కాలేజ్ సర్కిల్ ప్రాంతాలలో ఉన్న ఖాళీస్థలాలను పరిశీలిం చారు. ఖాళీ స్థలాలలో ఎవరు చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్గించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశించారు. ఈయన వెంట మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, శానటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్ ఉన్నారు.



## డీఎస్పీని కలిసిన బిజెపి నాయకులు

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ని బత్తలపల్లి బిజెపి మాజీ కన్వీనర్ వీరనాగరప్ప , ముళ్ల గురు సురేంద్ర నాయుడు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చ అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి వడ్డే తిరుపతయ్య ,ముసుగు రామచంద్ర ,ఆకులేటి తరుణ్ కుమార్, పాల్యం తేజ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి మౌనిక మృతి..

**-నివాళులర్పించిన వైసిపి నాయకులు**

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరాజుపల్లి గ్రామానికి చెందిన కురుబ శ్రీనివాసులు కుమార్తె విద్యార్థి మౌనిక బుధవారం బెంగళూరులో ప్రమాదవశాస్తూ బస్సు కింద పడి మృతి చెందింది. గురువారం పెనుకొండ మాజీమంత్రి మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ మౌనిక పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషాశ్రీ చరన్ భర్త చరణ్ అక్కడికి చేరుకొని మౌనిక భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ధరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ, ఈబీసీకేటగిరికి చెందిన 21 నుంచి60 సం వత్సరాలుమధ్య ఉన్నవారు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వైబ్సైట్లో ఈనెల 31 నుంఇ ఫిబ్రవరి 7వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రుణాలకు బీపీఎల్ కుటుంబాల వారు అయి ఉండాలన్నారు. జనరిక్ మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి (భీఫార్మ్సు, డీ ఫార్సీ) చేసిన వారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునే వారు కుల ధృవీకరణపత్రం, డేట్ ఆఫ్బర్త్సర్టిఫికెట్, రేషన్, ఆదార్కార్డు, ఫోటో, బ్యాంక్ పాసు పుస్తకం, తదితర డాకుమెంట్స్ తో సచివాలయం లోదరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అలరించిన ధర్మవరం కళాకారుల నాట్యప్రదర్శన

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీశైలంలో జనవరి 28, 29వ తేదీలలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం ఆహ్వాన మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మనకు చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ వారి శిష్య బృందం ధర్మపతంలోని బ్రహ్మరి వేదికపై 40 మంది శిష్య బృందంతో నిర్వహించిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నాట్య ప్రదర్శనలో శివనామ నృత్యములు దేవి నాట్యములు ప్రదర్శించిన తీరు అందరిని ముగ్ధుల్ని చేసింది. ప్రేక్షకుల చప్పట్లు మారుమోగాయి. అదేవిధంగా బాబు బాలాజీ కుమార్తెలు హర్షశ్రీ రామ లాలిత్యా చేసిన జంట నాట్యములు ప్రేక్షకులను, వీక్షకులను, ఎంతగానో అలరించాయి. అనంతరం ఆలయ పిఆర్ఓ శివారెడ్డి చేతులమీదుగా అందరికీ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేశారు.



## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గిఉండాలి



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గిఉండి వాటి ప్రకారం నడుచుకోవాలని టూటౌన్ సీఐ రెడ్డప్ప సూచించారు. పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో గురువారం రాత్రి సీఐ రెడ్డప్ప తన సిబ్బందితో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా బాల్యవివాహాలు జరపరాదని అలా చేస్తే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధం గా సైబర్ నేరగాళ్ల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా పోన్ చేస్తే జాగ్రత్తగా వ్యవహరించాలని సీఐ సూచించారు.

## జడ్పీ సమావేశంలో వైసిపి సభ్యులపై ఎంఎస్ రాజు ఫైర్..



రొళ్ల మేజర్ న్యూస్:అనంతపురం పట్టణంలో గురువారం జరిగిన సర్వ సభ్య సమావేశం లో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇంటి వద్దనే సెల్ ఫోన్లో వాట్సప్ ద్వారా అనేక సేవలు అందించే.. వాట్సప్ గవర్నెన్స్ అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వాట్సాప్ సేవలను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సమావేశంలో ప్రవేశపెట్టారు..ఈ మహోన్నత కార్యక్రమాన్ని జీర్ణించుకోలేని వైసీపీ సభ్యులు సమావేశంలో లేనిపోని రాద్ధాంతం చేయడంతో ఎమ్మెస్ రాజు వారితో వాదనకు దిగి..ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి ఇలా వ్యతిరేకించడం ఏంటని జడ్పీ సమావేశంలో పాల్గొన్న వైసిపి జడ్పీ సభ్యులను నిలదీసి అడుగుతూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఎం,ఎస్,ఆర్.

## రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన టిడిపి నాయకులు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణానికి చెందిన అహ్మద్ భాషా కుమార్తె ఫాతిమా (15 నెలలు చిన్నారి) బ్లడ్ టూమా కాన్సర్ తో బెంగళూరు ఆసుపత్రి నందు చికిత్స పొందుతోంది. చిన్నారి వైద్య చికిత్సల కోసం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అభిజ్ఞ ఫౌండేషన్ చైర్మన్, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి ని గమనించి ఆర్థిక సాయం అందించిన పవన్ కుమార్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు విద్యాసంస్థల బంద్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :: సత్య సాయి జిల్లా వ్యాప్తంగా నేడు విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు ఏఐఎ స్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైఎస్ఆర్ ఎస్ యు నాయకులు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ నారాయణ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి టీచర్ మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతి పై సమగ్ర విచారణ చేయాలని, నారాయణ కళాశా లను సీజ్ చేయాలని, మంత్రి నారాయణ బర్తే ఆఫ్ చేయాలని వారం రోజుల నుంచి పోరాటాలు జరుగుతున్నట్లు వివరించారు. దీనిని నిరసిస్తూ నేడు విద్యాసంస్థలు బంద్ చేపట్టడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, అఖిల్, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర, ప్రధాన కార్యదర్శి శివ శంకర్ రెడ్డి, నరసింహమూర్తి వినోద్, బన్నీ, భాను, అంజి, చంద్ర మౌళి, రవి పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కు బీసీ, బ్రాహ్మణ, ఈబీసీ,కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపు కార్పొరేషన్ల ద్వారా 2004 యూనిట్లు మంజూరు అయ్యాయని బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరానికి 42.86 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు.బీసీ కార్పొరేషన్ కు 1472,బ్రాహ్మణ కార్పొ రేషన్లకు 11, ఈబీసీ కార్పొరేషన్ కు 86, కమ్మ కార్పొరేషన్ కు 46 క్షత్రియ కార్పొ రేషన్లకు 13, రెడ్డి కార్పొరేషన్ కు 24, వైశ్య కార్పొరేషన్ కు 17, కాపు కార్పొరేషన్ కు 345యూనిట్లు మంజూరయ్యాయి వివరించారు. ఇందుకు జిల్లాలో స్థిర నివాసం కలిగిన బీసీలు ఏబిసిడిఈ కేటగిరీలు, ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాలవారు ఫిబ్రవరి 7వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగి, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, వయస్సు ధృకరణ పత్రం, ఆధార కార్డు, బ్యాంకు ఖాతాలతో ఏపీఓబీఎంఎంఎస్(APOBMMS) వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం మండల, మున్సిపాలిటీ కార్యాలయాల్లో సంప్రదించాలని పై ప్రకటనలో తెలిపారు.

## క్షయ,కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి లో క్షయ మరియు కుష్టు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ప్రజల నుండి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ రామ్మోహన్ ,సూపర్వైజర్ అబీద్ భాషా మురలి హెల్త్ అసిస్టెంట్ ఎమ్మె ఎల్ హెచ్ పి శిరీష ఏఎన్ఎం అరుణ ఆశ భారతి ,సుధారాణి లు పాల్గొనడం జరిగింది.

# టెక్నాలజీతో చోరీలకు అడ్డుకట్ట

**- నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి, ఓడి చెరువు ఎస్సై మల్లికార్జున రెడ్డి**



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండలం లో వరుసగా ఇటీవల దొంగతనాలు చోటు చేసుకోవడం పట్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రధాన రహదారులు, కూడళ్ళు, వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఓబులదేవర చెరువు పోలీస్ స్టేషన్ నందు దుకాణదారులు హోటళ్ళు, వివిధ రకాల వ్యాపారస్తులు, లబ్ధిదారులకు గురువారం అవగాహన కల్పించారు. తమ పరిధిలో ప్రతి దుకాణ దారుడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగిన వెంటనే దానిని పసికట్టి నిజం నెగ్గు తేల్చేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. దుకాణదారులు ఐక్యతతో మండలం లోని వివిధ కూడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల గత రెండు రోజుల క్రితం జరిగిన వరస దొంగతనాలు జరిగాయని దొంగలను పట్టుకోవడంలో ఆలస్యమైందన్నారు. తమ తమ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగల భయం నుంచి ముక్తి పొందవచ్చని తెలియజేశారు. పోలీసులు కూడా రాత్రిపూట గస్తీలు ముమ్మరం చేసినట్లు చెప్పారు. ప్రధాన రహదారులు కూడ లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేసినట్లు చెప్పారు. అనుమానాస్పద స్థితిలో కొత్త వ్యక్తులు సంచరించిన తక్షణమే వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓడిసిలో వరుస చోరీలు..

**పట్టుకోండి చూద్దాం అంటూ...పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు**



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లో వరుస చోరీలకు పాల్పడుతూ.. పట్టుకోండి చూద్దాం అంటూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఓబుళదేవర చెరువులో ఓ మహిళ మెడలో బంగారు చైన్ లాక్కెళ్లిన ఘటన మరువక ముందే.. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలపై బుధవారం రాత్రి దొంగలు చొరబడ్డారు. అర్ధరాత్రి వేళ ప్రధాన బస్టాండ్ కూడాల్లోని శివాల యం ఎదురుగా ఉన్న బాబావలి దుకాణంలో షట్టర్ పగలకొట్టి దుకాణంలో ఉన్న 30 వేల నగదును ఎత్తుకెళ్లారు. మరో పక్క షాపు లో చోరీకి యత్నించారు. దుకాణంలో నిద్రిస్తున్న యజమాని నిద్రలేచి అరవడంతో అక్కడి నుంచి దొంగలు పారిపోయారు. తెల్లవారుజామున బాబావలి దుకాణం తెరిచేందుకు రాగా షెటర్ పగులకొట్టి నట్లు గుర్తించారు. చోరీకి గురైనట్లు గుర్తించి విషయాన్ని పోలీసులకు సమాచారం చేరవేశారు. ఎస్సై మల్లికార్జున రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. అర్ధరాత్రి లో దొంగలు పాల్పడినట్లు సీసీ కెమెరాలు నిక్షిప్తమై నట్లు ఎస్సై తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామన్నారు. బాధిత యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కుష్టు వ్యాధి పై అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటూరు గ్రామంలో గురువారం మండలం లోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య విస్తరణాధికారి ఓబులేష్ మాట్లాడుతూ మైకో బాక్టీరియం లెప్రె అనే బ్యాక్టీరియా వలన ఈ కుష్టి వ్యాధి వస్తుందని ఈ లక్షణాలు ఉన్న వారు తుమ్ములు, దగ్గడం వలన గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందన్నారు. కార్య క్రమంలో యం.యల్. హెచ్. పి. నాగమల్లిక, హెల్త్ అసిస్టెంట్ మునల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది బేగ్, అంగన్వాడీ కార్యకర్త సుమియా, ఆశా కార్యకర్తలు ఇందిరా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పొలాలకు రహదారి ఏర్పాటు..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దిగువబత్తినవారిపల్లి చెందిన దళితుల పొలాలకు పోకుండా అడ్డగించి ఇద్దరు మహిళలపై దాడి చేసి రహదారిని మూసి వేసిన సంఘటన జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగుల య్య, డివిఎంసి సభ్యులు బకెట్టి రవీంద్రలు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయించారు. రెవిన్యూ అధికారులను రహదారిని చూప మని కోరగా తాహశీల్దార్ శోభా సువర్ణమ్మ స్పందించి ఎస్సై గోపి సమక్షంలో గురువారం రహదారి అడ్డు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ విషయం పై కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామికి తెలపగా ఆయన వెంటనే స్పందించి దళితులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు రహదారిని ఏర్పాటుకు చేయించి నందుకు ఆయనకు ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యుల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివన్న శంకర్ నారాయణ , నరసింహులు, వీరనారాయణ, సుందరయ్య, పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : బడుగు, బలహీన,మైనార్టీ, పేద ప్రజల అభ్యున్నతి కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని అటువంటి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా సత్యం, మాజీ డిసిసి సుధాకర్ హాజరయ్యారు. ముందుగా మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ చేతుల మీదుగా ఇనాయతుల్లా శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పూర్తి భాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ నియోజక వర్గాలలోని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మండల కన్వీనర్లు తదితర కమిటీలను ఎంపిక చేసి అర్హత పత్రాలను డిసిసి అధ్యక్షులు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు కి , మంత్రి నారా లోకేష్ కి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతా యన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు



అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుం దన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో క్యాన్సర్ బాధితురాలికి
## సీఎం రిలీఫ్ ఫండ్ రూ.7 లక్షలు మంజూరు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలంలో చెన్నంపల్లి గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన జి వెంకట లక్ష్మి గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స కోసం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను అనంతపురంలో కలిసి వారి పరిస్థితి తెలియజేశారు. మంత్రి సత్య కుమార్ వెంటనే స్పందించి అదేరోజు ముఖ్యమంత్రి ఆఫీస్ కి పంపించి వెంటనే వారికి హైదరాబాదులో ఉన్న బసవతార హాస్పిటల్ లో చికిత్స పొందేలా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 7 లక్షల రూపాయలు విడుదల చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సమాచారం రాగానే భారతీయ జనతా పార్టీ (బిజెపి) మాజీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు కొనకొండ్లా రాజేష్ గురువారం బాధితురాలు ఇంటికి వెళ్లి చికిత్స కోసం వచ్చిన పత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో సత్య కుమార్ యాదవ్ నుంచి మీకు అన్ని సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి , కుటుంబ సభ్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గ, గంగ రాజేష్, బిజెపి మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, దామోదర్, కొండ వెంకటరెడ్డి, దినేష్, రామన్న, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రొళ్ల మండలంలో ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ..



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను , ప్రభుత్వ కార్యాలయాలను గురువారం రోజు సత్య సాయి జిల్లా పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా తాహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన అధికారులతో పలు విషయాల గురించి చర్చించి ఫిబ్రవరి ఒకటవ తారీఖున వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని ఉదయం ఆరు గంటల నుండి పెన్షన్ లబ్ధిదారులకు అందేటట్టు చూడాలని తహసిల్దార్ మరియు సంబంధిత అధికారులకు తెలియజేశారు.

## గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన
### - డీఎస్పీ విజయకుమార్



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన కొత్తచెరువు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ సీఐ ఇందిర పాల్గొని పలు అంశాలపై పోలీసులు చైతన్యం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధానంగా గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతేకాకుండా పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "ఖర్మాసుపత్రి"
### - మారని అధికార యంత్రాంగం
### - రోజురోజుకు పెరుగుతున్న రోగుల అవస్థలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించడంలో అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుంది. నగర శివారులోని డాల్ఫిన్ హెూటల్ వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతనికి పరీక్షించిన వైద్యులు అతని పరిస్థితిపై స్కానింగ్ రాశారు. దీంతో గంటల తరబడి సిబ్బంది అతనిని స్కానింగ్ తీసుకు వెళ్లకపోవడంతో తప్పని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులే ఇలా అతనిని మోసుకొని వెళ్లారు. అధికారులకు కనీస కనికరం కూడా లేని దౌర్భాగ్య పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజురోజు దర్శనమిస్తోంది. వారి తీరు మారకపోవడంతో రోగుల అవస్థలు ప్రతిరోజు వర్ణనతీతంగా మారాయి. ఇటు అధికారులను అటు ప్రజాప్రతినిధులను సైతం వారు తప్పుదోవ పట్టించి వ్యవహారాలన్నీ చక్కగా పెడుతున్నారు.

## ఉద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు
### - ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్న ఉద్యోగులు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఆయుష్మాన్ హెల్త్ మందిర్ లో విధులు నిర్వహించే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హనుమంతు కుటుంబానికి తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం వారి కుటుంబానికి తమ వంతు సహకారంగా రూ. 75 వేల ను అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఏపీ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్లు లక్ష్మీనారాయణ రెడ్డి, మారుతి, గణేష్ లు వారి అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని డి హీరేహాళ్ మండలంలోని, నాగలాపురం పిహెచ్సి పరిధిలో ఉన్న ఎం హనుమాపురంలో విధులు నిర్వహిస్తున్న హనుమంతు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి తమ వంతుగా అండగా నిలవాలని వారు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబంలోని వారికి ఉద్యోగం కల్పించి తోడ్పాటును అందించాలని కోరారు.



## దేశంపై చెరగని ముద్ర వేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ
### - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** భారత దేశంపై చెరగని ముద్ర వేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. మహా త్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కార్యాలయం లో గురువారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, కమిషనర్ మల్లికార్జున రెడ్డి లతో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలిచాయన్నారు గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి నపుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంపై హర్షం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగు జాతి గర్వించదగ్గ మహాజన నాయకులు, సామాజిక ఉద్యమాల పితామహుడు పీడిత ప్రజల విముక్తి ప్రదాత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగ జాతి ముద్దు బిడ్డ నిత్యకృషీవలుడు, మానవతావాది మంద కృష్ణ మాదిగకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించటం అభినందనీయం హర్షణీయమని మాదిగ జర్నలిస్టు ఫోరమ్ (ఎంజెఎఫ్) సత్య సాయి జిల్లా కన్వీనర్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో పలు సర్కిల్లో ఆహార పొట్లాలు వాటర్ బాటిల్ లు పంపిణీ చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.



# ఉద్యమాలు చేసే నాయకులపైనే కేసులు




**-విద్యార్థిని చంపిన నారాయణయాజమాన్యం ఏసీగదిలో**
**-నేడు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలబంద్కు పిలుపు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేసే నాయకులపైన కేసులా, విద్యార్థిని చంపిన నారాయణ యాజమ్యాం ఏసి గదిలోనా అని విద్యార్థిసంఘాల నాయకులు మండిపడ్డారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.. అనం తపురంలో నారాయణ విద్యాసంస్థలో పీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మె దటి సంవత్సరం విద్యార్థి మరణిస్తే నారాయణ కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి సీజ్చేయాలని గత వారం రోజుల నుంచి ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే జిల్లాలో విద్యాశాఖ అధికారులు, పోలీసులు ఇంతవరకుకేసులు నమోదు చేయలేదన్నారు. బుధవారం కళాశాల వద్ద విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో బంద్కు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. శుక్రవారం కూడా సత్యసాయిజిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ చేయనున్నట్టు వారు తెలిపారు. విద్యాశాఖ మంత్రికి నిజంగా నిజాయితీ ఉంటే నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లని పక్షంలో త్వరలో మీ కార్యాలయాన్ని ముట్టడి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగా ర్జున, ఏఐఎస్బీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతలయ్య, జగదీశ్, ఎన్ఎస్ఎరీఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, వైఎస్ఆర్ఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, ఏఐఎస్బీనాయకులు తరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, విక్కీ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8,9 తేదీలలో 7వ రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ

**-టోర్నీని సద్వినియోగం చేసుకోండి**
**- ఎంఈఓ - 2 గోపాలానాయక్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కొత్తపేట ఉషోదయ ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఫిబ్రవరి 8,9 తేదీలలో రెండు రోజుల పాటు 7వ రాష్ట్రస్థాయి చెస్ టోర్నీని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ-2 గోపాలానాయక్, టోర్నీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈమేరకు 'స్వాతిక్లినిక్ గురువారం వారు కరపత్రాలను ఎంఈఓ చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు.అనం తరం వారు మాట్లాడారు.. ఫిబ్రవరి 8.9 తేదీలలో రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ జరుగుతుందని, ఈ టోర్నీకి ముఖ్యఅథిదులుగా ఏపీ స్టేట్ చెస్ అసోషియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉమ్మడిజిల్లా చెస్ అసోషియేషన్ కార్యదర్శి రవిరాజ్, టోర్నీ 'హానరబుల్ ప్రసిడెంట్ డాక్టర్ బీవీ సుబ్బారావులు హాజరవుతారన్నారు. టోర్నీ మొత్తం నగదు బహుమతి రూ.60వేలు ఉంటుందన్నారు. ఈ చెస్ టోర్నీ ఏపీ స్టేట్ అసోషియేషన్ కార్యదర్శి సుమన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9912647370, 08559-2218132 నెంబర్లకు పోన్చేయాలన్నారు. సమావేశంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులుశీలానాగేంద్ర, కార్యదర్శిజయరాం,కోశాదికారి మోహన్, సభ్యులు చాంద్ బాషా, వైకేశీన, సుబ్బారావు, పోలా ప్రభాకర్, బండ్లపల్లి రంగనాథ్, సుకుమార్, పాల్గొన్నారు.

# మహనీయుడు గాంధీజీ

**- కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మన దేశ స్వతంత్ర పోరాట దశను మార్చి, స్వాతంత్ర్యం సాధనకు అనేక మందిని ప్రభావితం చేసి, భారతదేశానికి స్వాతంత్ర్యం రావటంలో తన వంతు కృషి చేసిన మహనీయుడు గాంధీజీ అని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి,డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే తరాలు స్వాతంత్ర్య పోరాట గాథలు మరిచిపోకుండా, స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తిని అందరికీ తెలియజేయాలని విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా..మన్నించు

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : భారత దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, వర్ధంతికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఆ మహాత్ముని స్మరించుకుంటూ ఆయనకు నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడడం పరిపాటి. అలాంటి మహాత్ముని వర్ధంతిని సాక్షాత్తు కలెక్టరేట్ కార్యాలయ అధికారులే విస్మరించారు. మహాత్మా గాంధీ వర్ధంతి రోజున కనీసం ఆయనను స్మరించుకునేలా ఒక చిత్రపటానికి నివాళి అర్పించకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కలెక్టరేట్ అధికారి యంత్రాంగం ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఒక పది నిమిషాల సమయం కేటాయించి నివాళు లర్పించకపోవడం ఏంటని ప్రజాసంఘాల నాయకులు మేధావులు స్వాతంత్ర సమర యోధులు ప్రశ్నిస్తున్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

**- గడచిన 24 గంటల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిన్నటి నుండీ ఈరోజు వరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. పెద్దపప్పూరు మండలం షేక్ పల్లి గ్రామంలో ఎస్సై నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ఐదుగురు జూదరులను అరెస్టు చేసి రూ. 51,500/- నగదు, 5 బైకులు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై 655 కేసులు నమోదు చేశారు. రూ. 1,25,220/- లు ఫైన్స్ వేశారు. బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 51 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు. కొనసాగుతోన్న గస్తీ.... బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద , దేవాలయాల పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు గంజాయి, తది తర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మాదక ద్రవ్యాల కట్టడి, సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

# ప్రభుత్వం మారినా ఇంకా జగన్ ఫోటోలేనా?

**-ప్రధాన ద్వారం పక్కలో జగన్ ఫోటో**
**-సచివాలయ సమావేశ మందిరంలో వైసిపి పార్టీ టోపీలు, పాత పాకెట్ క్యాలెండర్లు**





**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ప్రభుత్వం మారిన అధికారులు మేల్కొనలేదు సచివాలయాల్లో జగన్ ఫోటోలు దర్శనమిస్తున్న తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కోట్ల మరి సచివాలయంలో పై అంతస్తులు ఉన్న సమావేశం మందిరంలో గత ప్రభుత్వంలో వాలంటీర్లకు ఇచ్చే పాకెట్ క్యాలెండర్ (జగన్ ఫోటోతో ఉన్నవి) వైసిపి రంగులతో కూడిన టోపీలు ఇంకా దర్శనమిస్తూనే ఉన్నాయి. సచివాలయంలోని ప్రధాన ద్వారం పక్కన అత్యవసర నెంబర్లు కలిగిన బోర్డుకు జగన్ ఫోటో ఇంకా దర్శనం ఇస్తూనే ఉన్నాయి. ఇది చూసి ప్రజలు ప్రభుత్వం మారిన జగన్ ఫోటోలు వైసిపి రంగులు కలిగిన టోపీలను ప్రభుత్వ కార్యాలయంలో ఉంచడంపై సచివాలయం లేదా వైకా వైసీపీ కార్యాలయం అని నివ్వెర పోతున్నారు. రాజకీయ పార్టీలపై ఇంత ప్రేమ ఉంటే ప్రజలకు ఏం సేవ చేస్తారని మండిపడుతున్నారు.

# ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలి

**-41 రోజు సంకల్ప మండల దీక్ష విరమించిన బిఎల్ నరసింహులు**
**-కొబ్బరినీళ్లు తాపీ దీక్ష విరమింపజేసిన టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న బిరుదు కేటాయించాలని ధర్మవరం పట్టణానికి చెందిన పట్టు చీరల పాలిష్ కార్మికుడు బి ఎల్ నరసింహులు గత 40 రోజులుగా చేస్తున్న సంకల్పం మండల దీక్షను జడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి కొబ్బరి నీళ్లు తాపి దీక్షను విరమింజేచేశారు .ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని, దేశవ్యాప్తంగా చాటి చెప్పేలా కృషిచేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని, ఆయన సేవలు స్మరించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ఇవ్వాలని డిమాండ్ చేశారు . అనంతరం బిఎల్ నరసింహులు పూలమాలతో సన్మానించి కొబ్బరి నీళ్ళు ఇచ్చి దీక్షను విరమింప చేశారు. దీక్షా శిబిరం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కు ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, ధర్మవరం చెరువు సాగునీటి సంఘం చైర్మన్ రేనాటి శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి,బట్టా ఆస్వర్త నాయుడు, తుమ్మల నరసింహారెడ్డి, తిప్పేపల్లి వెంకటరాముడు, నరసింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# 2న వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..



**రామగిరి మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని రెండవ తేదీన పేరూరులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కర్ణాటక శాసనసభ్యులు ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు తెలిపారు. గురువారం పేరూరులో విలేకరుల సమావేశంలో వడ్డెర్ల సంఘం మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చేసిన కృషిని వారు తెలియజేశారు. అలాగే విగ్రహ ఆవిష్కరణ రోజు అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని వడ్డెర్ల ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వడ్డెర సంఘం అధ్యక్షుడు సుబ్బు, అంజి ,పెద్దప్ప ,టైలర్ రామకృష్ణ, నాగరాజు, చిరంజీవి, నాగభూషణం, చిన్న అంజి, చిన్న శీనా, కుడుమ రామంజి తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 3న కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నాను జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో దాదాపు 20 వేల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు ఇప్పుడున్న పరిస్థితులలో ఆటో డ్రైవర్ కుటుంబం గడవంగానే కష్టంగా ఉంది, ఇలాంటి తరుణంలో రాపిడో అనే ప్రైవేట్ సంస్థ నీ నగరంలోకి తీసుకొచ్చారు. గంటల తరబడి ఆటో స్టాండ్ లో కిరాయి కోసం వేచి ఉంటున్న పరిస్థితిలో ఈ పరిస్థితులలో వేరే ఆటో వచ్చి రాపిడో అని ప్యాసింజర్ ని పిలుచుకొని వెళ్లే సమయంలో డ్రైవర్ కి డ్రైవర్ కి మధ్య ఘర్షణ వాదన ఏర్పడుతుంది. ఈ యాప్ వల్ల సాధారణ ఆటో డ్రైవర్లు సంపాదన లేకుండా కృంగిపోతున్నారు అందువల్ల ఆటో డ్రైవర్లకు సమస్యనుగా మారిన ఈ రాపిడ్ మహామారిని తక్షణమే అనంతపురం నగరం నుంచి బహిష్కరించాలని ఫిబ్రవరి మూడో తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ , వెంకట్ నారాయణ, ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ అజం బాషా , కార్యదర్శి ఆదినారాయణ, రెండో పట్టణ కార్యదర్శి ఎన్టీఆర్ శీన, అధ్యక్షులు నాగరాజు, ట్రెజరర్ రామలింగారెడ్డి .ఆటో యూనియన్ నాయకులు, ఉలిగప్ప, గఫూర్, బంగారు నాగరాజు, శివ, సీనా, ఇర్ఫాన్, నిజాం, నాగేంద్ర, మరి స్టాండలీడర్లు డ్రైవర్లు పాల్గొన్నారు..

## చోరీకి గురైన కిరాణా షాపులను పరిశీలించిన డిఎస్పి



పుట్టపర్తి క్రైమ్/ పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు పట్టణంలోని బుక్కపట్నం రహదారిలో ఉన్న రెండు కిరాణా షాపుల్లో బుధవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి చోరీలకు పాల్పడ్డారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విషయం తెలుసుకున్న వెంటనే పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ గురువారం సిఐతో కలిసి చోరీ జరిగిన ప్రాంతాలని పరిశీలించారు. అంగళ్లలో ఏమేమి చోరీకి గురిఅయ్యాయి అన్న విషయాలను యజమాలతో అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి సమయంలో చోరీకి పాల్పడ్డ దొంగల దృశ్యాలను సిసి ఫుటేజులలో రికార్డు కావడంతో వారిని గుర్తించే పనిలో ఉన్నట్లు డిఎస్పి తెలిపారు త్వరలోనే ఈ చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ టీములను రంగంలోకి దింపామని క్లూస్ టీం ద్వారా ఫింగర్ ప్రింట్ సేకరించాలని సిఐ కి ఆదేశించారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని డిఎస్పి వెల్లడించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ వర్ధన్, నోడల్ పర్సన్ రాధమ్మ ఆధ్వర్యంలో గురువారం కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంట్లో కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే చేపట్టామని తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు కుష్టు వ్యాధి ప్రధానంగా శ్వాసకోశ చుక్కల ద్వారా వ్యాపిస్తుందన్నారు.కుష్టు వ్యాధి ప్రధానంగా పరిధీయ నాడీ వ్యవస్థ, చర్మం, కళ్ళు, రెటిక్యులోఎండోథెలియల్ వ్యవస్థ, ఎముకలు, కీళ్ళు, శ్లేష్మ పొరలు, కండ రాలు, వృషణాలు, అడ్రినల్స్ వంటి ఇతర కణజాలాలతో సహా వివిధ శరీర వ్యవ స్థలను ప్రభావితం చేస్తుందన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే చికిత్స చేయించుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని పేర్కొన్నారు.ఫిబ్రవరి 2 వ తేదీ వరకు ఈ సర్వే చేపట్టనున్నామని, ప్రజలందరూ సహకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై పోరాటం

**అగళి మేజర్ న్యూస్:** రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 7 నెలలైనా ఒక్క రూపాయి అందించకపోవడంపై రైతులు మండిపడుతున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, తాలూకా సమన్వయకర్త ఈరలక్క ప్ప అన్నారు. గురువారం శ్రీ శంకరే శ్వర స్వామి ఆలయం వద్ద మండల స్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, తాలూకా సమన్వయకర్త ఈరలక్క ప్పలు పాల్గొన్నారు. రైతులకు నాణ్యమైన 9 గంటల విద్యుత్ ను వ్యవసాయానికి ఇవ్వటం లేదని, లో వోల్టేజీ సమస్య, అనధికార విద్యుత్ కోత తో పెట్టిన పంటలు చేతికందక ఆర్థికంగ నష్టపోతు న్నామని రైతులు సతమతమవుతున్నారని అన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా శ్రీశైలం నీళ్ళు తీసుకురావడానికి ఉన్న కాలువను వెడల్పు చేయకుండా ఉన్నదానికే కాంక్రీట్ వేసి పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు చూ స్తున్నారని అన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోసం ముందుగా దరఖాస్తు చేసుకున్న రైతులకు పంపిణీ చేయకుండా, ఎలాంటి దరఖాస్తులు చేయకుండా తెలుగు దేశం నాయకులు ట్రాన్స్ పా ర్మర్లు ఎత్తుకెళ్లి పోతున్నారని ఆరోపించారు. మండలానికి 14 ట్రాన్స్ పా ర్మర్లు మాత్రమే ఇస్తున్నారని పంచాయతీకి ఒకటి చొప్పున ట్రాన్స్ పా ర్మర్లు ఇవ్వటం లేదని, అయితే ప్రభుత్వం ఎంతో ఆర్భాటం చేస్తుందన్నారు.ఇప్పటివరకు అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయకపోవడం దారుణమన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ గురువారం



తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులతో హంద్రీనీవా కాలువ, విద్యుత్ సమస్యలపై నిరసన కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి అనుబంధ కమిటీల పై నాయకులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సమన్వయకర్త ఈరలక్క ప్ప, ఆనంద రంగారెడ్డి, రంగే గౌడ్, వైస్ ఎంపీపీ హేమంత్ రాజు, సదానంద ఆరాధ్య, సర్పంచులు హనుమంతరాయప్ప, ముద్ద రాజు,కృష్ణప్ప, శివకుమార్, బసవరాజు, మధు, జయ రామప్ప, జయ కుమార్, సీకే. నారాయణ, మైలారప్ప, వినయ్, నందీష్, విశ్రాంత ఉపాధ్యాయుడు హనుమంతరాయప్ప, సొసైటీ రామచంద్రప్ప, భోజే గౌడ, యువ నాయకుడు ఈరన్న మల్లికార్జున, గోవా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల బంద్

## – పిలుపునిచ్చిన ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యూఐ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అనంతపురం సోముల దొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మరణించిన ఘటన పై యాజమాన్యం పై విద్యాశాఖ మంత్రి గాని జిల్లా మంత్రులు గాని ,అధికారులు గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల బంద్ కు పిలుపు నిచ్చినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక ఎన్జీవో భవన్ లో వారు గురువారం విలేకర్ల సమావేశంలో ఏఐఎస్ఎఫ్, అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వంశీ, ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకులు అనిల్ కుమార్ మాట్లాడారు. అనంతపురం నగరంలో ఐదు రోజుల క్రితం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కళాశాల భవనం పైకి దూకి మరణిస్తే, జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం ఇంతవరకు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం పైన కేసు నమోదు చేయలేదని మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి , వైద్య శాఖా మంత్రి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి ముగ్గురు ఉన్నప్పటికీ నారాయణ జూనియర్ కళాశాల సంఘటన పైన నోరు మెదపక పోవడం శోచనీయం అన్నారు. తమ మంత్రి వర్గంలో ఉన్న మంత్రి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం కాబట్టి ఇంతవరకు నారాయణ విద్యాసంస్థల పైన రాష్ట్ర ప్రభుత్వం గాని, విద్యాశాఖ మంత్రి గాని జిల్లాలో ఉన్న ముగ్గురు రాష్ట్ర మంత్రులుగాని స్పందించకుండా వెనకేసుకు రావడం బాధాకరం అన్నారు. అలాగే ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ నారాయణ విద్యాసంస్థలు ఇస్తున్నకాసులకు కక్కుర్తి పడి విద్యార్థి చనిపోయినప్పటికీ ఇంతవరకు



ఆ కళాశాలలో ఏం జరిగిందనే అంశంపై నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించకుండా మిన్నకుండిపోవడం సిగ్గు చేటు అన్నారు. యాజమాన్యానికి వత్తాసుగా జిల్లాలో పనిచేస్తున్నారు ఆర్ ఐ ఓ గారిని సస్పెండ్ చేయాలని అదే విధంగా బిల్డింగ్ పైనుంచి దూకిన ఆనవాళ్లు చెరిపి వేసిన కూడా జిల్లాలో ఉన్న పోలీస్ యంత్రాంగం ఇంతవరకు కేసు నమోదు చేయక పోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాల నాయకులు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు కు పిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని, మంత్రి నారాయణను మంత్రివర్గం నుంచి తొలగించాలని , నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు అభిషేక్ , రాజు, భాను , సచిన్, మున్నా , బాలు, ప్రేమ్ కుమార్, వలి , భరత్, శ్రీకాంత్ , మధు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే వన్నూరును పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం వర్గాని కి చెందిన తెలుగుదేశం పార్టీ వడ్డే సాధికార జిల్లా అధ్యక్షులు వడ్డే వన్నూరు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన అనంతపురం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణస్వామి ఆయనను పరామర్శించి వైద్యులతో ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## రాష్ట్ర పండుగలా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినం

### – తాడిమర్రి మండల ఆర్యవైశ్య న్యాయ సలహాదారు బండారు వెంకటేష్



తాడిమర్రి ,మేజర్ న్యూస్: ఆర్యవైశ్యుల ఇలవేల్పు కల్పతరువు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ రోజున ప్రతి సంవత్సరం జరిగే మాఘశుద్ధ స్థితి నాడు రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా పండుగ నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండల సలహాదారు బండారు వెంకటేష్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ లో మారుతీ, సాయి , సత్య నారాయణ ,నాగరాజయ్య , తాబ్జుల్ సత్య నారాయణ , శంకర్ నారాయణ , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం పశు వైద్యశాలలో
# జంతు సంక్షేమ పక్షోత్సవాలు




**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీ నుంచి 30 తారీఖు వరకు జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాలు నిర్వహించవలసి ఉండగా ఈరోజు పశు సంవర్ధక శాఖ డాక్టర్ జి వెంకటేశ్ డిప్యూటీ డైరెక్టర్ ఉరవకొండ వారి ఆధ్వర్యంలో ప్రాంతీయ పశు వైద్యశాల రాయదుర్గం నందు ప్రజలకు మరియు సిబ్బందికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఉరవకొండ డివిజన్ ఉపసంచాలకులు పశు సంవర్ధక శాఖ డాక్టర్ జి వెంకటేష్ మాట్లాడుతూ జంతు సంక్షేమమే మానవ సంక్షేమమని కనుక సమస్త మానవజాతి జంతు సంక్షేమాన్ని గురించిన శ్రద్ధ ఎంతో అవసరమని సూచించారు. ఎండాకాలంలో పశుపక్షాదులు నీళ్లు లేక తిండి లేక ఇబ్బంది పడేటటువంటి అవకాశం ఉంటుంది కనుక మీ పరిధిలో మీ గృహము యొక్క పరిసరాల యందు వాటికి అవసరమైన నీరు మరియు తిండి గింజలు అందు బాటులో ఉంచాలని ఈ సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాలు తగ్గించి జంతువుల ఆరోగ్యం సంరక్షించాలని పశువైద్య సిబ్బంది సూచించారు. రోడ్డు పక్కన ఏదైనా పశువులకు యాక్సిడెంట్ జరిగినప్పుడు వెంటనే పశు వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి అవసరమైన ప్రధమ చికిత్స చేయాలన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం రోజున ఉచితంగా కుక్కలకు మరియు పిల్లులకు యాంటీ రేబిస్ వ్యాధి టీకాలు వేయించి రేబిస్ వ్యాధిబారి నుంచి కాపాడాలి అన్నారు. వీధి కుక్కలకు, పశు వులకు ఆహారం అందుబాటులో ఉంచుటకు వాలంటీర్లు ముందుకు రావాల న్నారు. ఏవైనా వ్యాధి బారిన పడితే పశువైద్య సిబ్బందికి తెలియజేయాల న్నారు. జంతువులను ఎవరైనా హింసించిన, వాటి పట్ల క్రూరంగా ప్రవర్తించిన, చంపిన కఠినమైన చట్టాలు ఉన్నాయని చెప్పారు. దేవాలయాలు మరియు వీధుల వంటి ప్రదేశాల లో జంతువులను వధించడం చట్టవిరుద్ధం, ఆటప ట్టించడం, వేధించడం, గాయ పరచడం, ఆహారం ఇవ్వడం లేదా శబ్దం లేదా ఇతరత్రా ఏదైనా జంతు వుకు ఇబ్బంది కలిగిం చడం నిషేధించబడింది. కావున ఎవరైనా జంతువుల పట్ల క్రూరం గా వ్యవహరిస్తే జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం, 1960, వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972 ప్రకారం శిక్షార్హులు అవుతారు. జంతువుల రవాణా నియ మాలు, 1978 రవాణా సమయంలో జంతువు ఆరోగ్యంగా మరియు మంచి స్థితిలో ఉండాలి. అనారో గ్యంతో ఉన్న లేదా రవాణాకు పనికిరాని జంతువును రవాణా చేయకూడదు. ఇంకా, గర్భిణీ మరియు చాలా చిన్న జంతువు లను విడిగా రవాణా చేయాలి. ఒకే వాహనంలో పశువులను ఎక్కువగా ఇరికించి రవాణా చేయకూడదు. జంతువుల హక్కులకు మద్దతుగా ఫిర్యాదును దాఖలు చేయడం గురించి వివరించారు. ఫిర్యాదు' దాఖలు చేయడానికి, ఒకరు మేజిస్ట్రేట్‌ను సంప్రదించి మౌఖికంగా లేదా వ్రాతపూర్వకంగా ఆరోపణ చేయాలి. ఒకరు అటవీ అధికారిని సంప్రదించవచ్చు, వారు మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేయవచ్చు. అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా అనే జంతు సంక్షేమ సంస్థలు మరియు వాటి చట్టాల గురించి అవగాహన కల్పించారు. తదుపరి రాయదుర్గం ప్రాంతీయ పశువైద్యశాలను సంపూర్ణ తనిఖీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగలింగేశ్వర్ రెడ్డి పశువైద్యాధికారి డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చండి
## - సిపిఐ సహాయ కార్యదర్శి బషీర్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకోవాలని ఆశ కలగానే మారిపోయిందని కూటమి ప్రభుత్వంలోనైనా పేదవాడి సొంత ఇంటి కల నెరవేరేనా అని సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి బషీర్ అన్నారు. రాష్ట్ర సిపిఐ పార్టీ పిలుపు మేరకు మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ సహాయ కార్యదర్శి బషీర్ మాట్లాడుతూ కనేకల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఇంటి స్థలం లేనివారిని గుర్తించి సమాచారం స్వీకరించామన్నారు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేము అధికారంలో వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ప్రతి పేదవానికి అర్హులకు ఇస్తామని హామీ ఇచ్చినారు అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ఓట్ల వేసి అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం గా ఏర్పడి అధికారం పీఠం ఎక్కి ఆరు నెలలు ప్రభుత్వం సభలలో ఎక్కడ కూడా ఇచ్చిన హామీని ఇంటి స్థలాలు విషయం ప్రస్తావించకుండా చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రమంతటా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం ఇవ్వాలని మండల ఎమ్మార్వో కార్యాలయం నందు లబ్ధిదారులని తీసుకొని వారి అర్జీలను ఎమ్మార్వో కి సమర్పించాలని ఆదేశించారాన్నరు. ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము 30లక్షలు ఇండ్లు ఇస్తామని ప్రతి పేదవానికి అందిస్తామని నమ్మ పలికి ఇంటి స్థలాలు ఇచ్చారు. కానీ వాగులో వంకల్లో ఇచ్చి ఉపయోగం లేని చోట ఇవ్వడంతో ఏ ఒక్కరు కూడా ఆ స్థలాలలో నిర్మాణాలు చేపట్టలేదు కాబట్టి గత ప్రభుత్వం చేసిన తప్పే అలాంటి తప్పు మీరు చేయకుండా ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంఊరి దగ్గరలో ఉన్నపొలం కొని లేఅవుట్ చేసి ప్లాట్లు వేసి నీటి సౌకర్యము విద్యుత్ సౌకర్యము రోడ్లు సౌకర్యము కల్పించి ప్రతి లబ్ధిదారునికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందులో భాగం మన రాష్ట్రంలో రేషన్ కార్డ్ లేని వారికి తక్షణమే రేషన్ కార్డు ప్రక్రియ చేపట్టి రేషన్ కార్డు ప్రతి పేదవానికి ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్, కనేకల్లు పట్టణ ఇంచార్జ్ జిఎం భాష, ఇన్సాఫ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాకిడి జిలాన్, కనేకల్ పట్టణ మైనార్టీ నాయకులు మన్సూర్, టైలర్ ఇషాక్ ఫారూఖ్ ఖాజా పీర్, ఏపీ దళిత హక్కుల మండల కార్యదర్శి ఎస్సీ జనార్ధన్, మహిళ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల సహాయ కార్యదర్శి ఎం శర్మాస్ బి, అధ్యక్షురాలు పి హసీనా, కోశాధికారి బి లలిత, సహాయ కార్యదర్శి బి పద్మ మరియు లబ్ధిదారులు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.





## సూపర్ 6 హామీలను
# అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
### వైఎస్సార్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని మాజీ శాసన సభ్యులు వై వెంకటరామిరెడ్డి కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6 హామిలను అమలు చేయడంలో విఫలం చెందింది అని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయటంలో చంద్రబాబు నాయుడు నైజాం అని, మూడు సార్లు ముఖ్యమంత్రి నలుగు సార్లు కుడా ముఖ్యమంత్రి అని చోప్పుకోటం కాదు ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా మోసం చేయటంలో మోసాలు ముఖ్యమంత్రిగా ప్రజలు భావిస్తున్నారు అన్నారు. ఏలాంటి అనుభవం లేని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒక్కసారి ముఖ్యమంత్రి అయితేనే ఎన్నికలలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన జగన్మోహన్ రెడ్డిని చుసి నేర్చుకోవాలని తెలిపారు. ప్రజలకు నారా లోకేష్ రేడ్ బుక్ రాజ్యాంగాన్ని అములు చేయటంలో ఉన్న ఉత్సాహం సూపర్ 6 అమలు చేయటంలో చూపాలన్నారు. ఎన్నికల ముందు ప్రచారంలో ఊగిపోయిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలపైన దాడులు, అమ్మాయి పైన హత్య చారలు జరుగుతున్న నారాయణ కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న పవన్ కళ్యాణ్ నోరు మెదపటం లేదన్నారు. అదేవిధంగా గుంతకల్లు మాజి మున్సిపల్ చైర్మన్ రామంజినేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆడర్ గడి తప్పింది అని పోలీసులు ఏకపక్ష దోరణితో వ్యవహరిస్తున్నా వైఖరి మంచిది కాదు అని ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతుంది అని ప్రశ్నించారు. అదే ఈవిధంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ మీడియా మిత్రుల పైన బెదిరింపులు చేయటం మంచిది కాదని, పత్రిక స్వేచ్చను హరించటాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, కౌన్సిలర్ లింగన్న, చాంద్, ఏల్లప్ప, ఫ్లెయిన్ మాబు, జయరామ్ రెడ్డి, వైఎస్ఆర్ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎండిఆర్ ఖలిల్, వంశి యాదవ్, గుంతకల్లు నియోజకవర్గం విభాగాల అధ్యక్షులు అబ్దుల్ భాసిద్, కోనకోండ్ల అంజి, తిక్కస్వామి, రంగనాయకులు, బాబు రావ్, పవన్, సూర్య ప్రకాష్ రెడ్డి, షాబుద్దిన్, వార్డ్ ఇంచార్జులు శేఖర్, సంపత్, బాల, వసంతా, కరిమ్ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన డా. కేబి మధు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించడంపై కళ్యాణదుర్గం పట్టణంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటాన్ని బాబు జగజీవన్ రామ్ విగ్రహం దగ్గర నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఊరేగింపుతో వెళ్లి పాలాభిషేకం చేశారు. డా సామ్రాట్ కేబి మధు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యన్‌సి ముత్యాలప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాదిగ జాతీయ ముద్దు బిడ్డ, మహాజనుల వైతాళికులు, నవయుగ అంబేద్కర్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేసిన జాతి ఉద్యమాలు, కులమతాలకు అతితంగా అనేక సామజిక ఉద్యమలతో పాటు అన్ని వర్గల అణచి వెతకు గురైన అట్టడుగు వరఘాల ప్రజల కోసం చేసిన పోరాటల ఫలితం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించినందులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బాబు జగజీవన్ రామ్ విగ్రహం కు పూలమాలలు వేసి అక్కడి నుండి కృష్ణ మాదిగ చిత్ర పటాన్ని డప్పులతో వూరేగింపుగా డా బిఆర్ అంబేద్కర్ విగ్రం దగ్గర వరకు వెళ్లి అన్నగారి చిత్ర పటానికి పాలాభిషేక చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో మాదిగ సాంస్కృతిక పాటలు పాడే వేలాది గొంతులు లక్షలాది డప్పుల కార్యక్రమం కోసం కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని అన్ని మండలాలలోని అన్ని గ్రామాలలో ఇంటికి ఒక డప్పు ఊరికోక వాహనంతో వేలాదిమందిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా సామ్రాట్ కేబి మధు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కళ్యాణదుర్గం తాలూకా గౌరవాధ్యక్షులు యన్‌సి ముత్యాలప్ప, తాలూకా సలహాదారులు ఒంటిమిద్ది గోవిందప్ప, బి నాగభూషణం, నరేంద్ర, చిరంజీవి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి, గణపతి విగ్రహాల ప్రతిష్ట



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి దేవి, వినాయక విగ్రహ ప్రతిష్ట నిర్వహించబ డుతుందని పూర్వ విద్యార్థులు తెలిపారు. 1958వ సంవత్సరంలో స్థాపించబడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్ప నందు ఎందరో విద్యార్థులు చదువును అభ్యసించి వివిధ రంగాలలో స్థిరప డ్డారు. గొప్ప గొప్ప వ్యక్తులు ఈ స్కూల్ నందు విద్యను అభ్యసించారు. వారు చదువుకున్న పాఠశాలకు "బడి రుణం తీర్చుకుందాం "అనే మంచి ఉద్దేశంతో ఈ స్కూలుకి సహాయ సహకా రాలు అందిస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఈ స్కూల్ నందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినాయి. అలాగే 2003– 2004 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు , శుక్రవారం జైపూర్ నుంచి తెచ్చిన పాలరాతి "సరస్వతి మాత" విగ్రహం మరియు "గణపతి విగ్రహంను" పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్కూలు కమిటీ చైర్మన్ అనుమతితో ప్రతిష్టింపబడునని ఈ కార్యక్రమాకి పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు అందరు రావాల్సిందిగా కోరుకుంటున్నామన్నారు. ఈ విగ్రహాల విలువ దాదాపు రూ. 6లక్షలు, ప్రతి సంవత్సరము చిన్న పిల్లలు అక్షరాభ్యాస కార్యక్రమం అమ్మవారి ముందు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

### లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి...
### ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** హైదరా బాద్ కేంద్రంగా వచ్చే నెల ఫిబ్రవరి 7వ తేదీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమా నికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం రాజు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎం రాజు గురువారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి ఉరవకొండ నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలి రావాలని పిలుపునిచ్చారు. మాదిగల బాగు కోసం పోరాడుతున్న పెద్దలకు మన వంతు సంపూర్ణ మద్దతు తెలపడం మనందరి బాధ్యతగా తెలిపారు. మాదిగ జాతి ముద్దుబిడ్డ శ్రీ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు, ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్ పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో... అనంతపురం కోవూరునగర్ లోని నారాయణ స్కూలులో నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్టు మోసాలు , తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ , తదితర సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు. అంతేకాకుండా... రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాలు-అనర్థాలపై చైతన్యం చేశారు. ప్రధానంగా మైనర్లు వాహనాలు డ్రైవ్ చేయరాదన్నారు. ఆ తల్లిదండ్రులు అప్రమత్తమై మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదన్నారు. రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు.

## కుష్టు వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాహత్మ గాంధీ వర్ధంతిని వైద్యాధికారిని డా. నాగశ్రీ ఆధ్వర్యం లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి వైద్యులు, సిబ్బంది పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రతి గ్రామం ను కుష్టు రహిత గ్రామం గా చూడాలని , ప్రస్తుతం జరుగుతున్న కుష్టు వ్యాధి పై జరుగుతున్న ఇంటింటా సర్వేలో లో ఆశా , ఏఎన్ఎంలు ప్రతి ఇంటిని సందర్శించి ఎవరైనా రాగి రంగు మచ్చలు వున్నవారిని గుర్తించి వైద్యులకు తెలియజేస్తే తగిన చికిత్స అందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో సిహెచ్ఓ లక్ష్మి నారాయణమ్మ సూపర్వైజర్ లు రాము , విజయలక్ష్మీ, ఎంఎల్ హెచ్ పి భాను, ఫార్మసిస్ట్ బాబు రావు , స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళులు

మడకశిర, మేజర్ న్యూస్ :: మండల పరిధిలో ని జిల్లెడగుంట జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మహాత్మ గాంధీ 77 వ వర్ధంతి దినోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యులు కే. భూతన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుతగా జాతి పిత, స్వాతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, వారు ఘనంగా నివాళులను అర్పించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ, సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమటి దారిని చూపిన క్రాంతి, తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛా భాణుడి ప్రభాత క్రాంతి మన శాంతి కపోతం మహాత్మా గాంధీ అని ఆయన తెలిపారు. ఆంగ్లేయులను ఆయుధాలతో ఎదుర్కోన లేమనే నగ్న సత్యాన్ని గ్రహించి సత్యాగ్రహం, అహింసా మంత్రం, సహాయ నిరాకరణ వంటి ఆయుధాలతో సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలను చేపట్టి బ్రిటిష్ సామ్రాజ్య అన్ని కూకటి వేళ్లతో సహా పెకలించిన భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించినది మహాత్మ గాంధీ అని కొనియాడారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్, వివక్షత లేని సమాజం, ప్రతి స్త్రీకి పురుషుడితో సమానమైన హక్కులు సాకారం ప్రతి భారతీయుని కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు .కరియణ్ణ, లలితమ్మ, రామాంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాట ఇచ్చారు.. నిలబెట్టుకున్నారు..!

**- సీసీ రోడ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం - హర్షం వ్యక్తంచేసిన పాళ్యం, కత్రిమల ప్రజలు**





పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని కత్రిమల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం బహిరంగ సభలో కత్రిమల, పాళ్యం, ఎద్దులపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు త్వరితగతిన నిర్మిస్తామని, రోడ్లు నిర్మిస్తేనే మీ ఊరికి వస్తానని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం నాడు మాట ఇచ్చారు.. నేడు ఆ మాటను నిలుపుకున్నారని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయా గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు శిలాఫలకాలను టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కలిసి ఆయన ఆవిష్కరించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎద్దులపల్లి, పాళ్యం, కత్రిమల గ్రామాల్లో పర్యటించిన వేళల్లో చాలా అధ్వాన్నంగా ఉండడం ఎంతో కలచివేసింది. వర్షాకాలంలో మడుగులను తలపిం చేలా రహదారులుండడం ఎంతో ఆవేదనకు గురిచేసిందన్నారు. వెంటనే ఈ మట్టి రోడ్లపై సీసీ రోడ్లు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని ఆనాడే నిర్ణయించుకున్నాన న్నారు. అందులో భాగంగానే ఎంతో నాణ్యతతో త్వరితగతిన సీసీ రోడ్లు ఏర్పాట్లు చేసి ప్రజల ఇబ్బందులను పరిష్కరించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దీంతో ఎద్దులపల్లిలో రూ.25లక్షలు, పాళ్యంలో రూ.94.50లక్షలు, కత్రిమలలో రూ.20లక్షలుతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. అలాగే ఎద్దులపల్లి గ్రామంలో సుమారు మరో రూ.40లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. మున్ముందు ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందించబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివా స రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా , ఏపీ గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు జింకల సంజీవకుమార్, ముసలి రెడ్డి, బొమ్మా మోహన్ కృష్ణ, రామాంజనేయులు యాదవ్, ఆదినారాయణ, కుళ్లా యప్ప, రామాంజనేయులు నాయక్, హమాలీ గోపాల్ పాల్గొన్నారు.

# జిజిహెచ్ ద్వారా నాణ్యమైన వైద్యాన్ని అందించండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**
**- కొటేషన్ అందించేందుకు నెల సరిపోదా**
**- ఎంపీ, ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాల దీనికి అనుబంధంగా కొనసాగే అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధికి ప్రధాన భూమికను పోషించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా కేవలం మాటలు చెప్పడం కాదని చేతల్లో చేసి చూపాలని తెలిపారు. ప్రతి ఒక్కరు సూక్ష్మంగా కాకుండా పెద్ద మనసుతో సేవలను అందించాలని దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన తర్వాత ప్రధానంగా తొలి సమావేశం లో అనేక అంశాలను చర్చించారు. అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆదాయవనరుగా చేసుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని అంశాన్ని పక్కన పెట్టారు.

**అధికారుల తీరుపై ఎంపీ ఆగ్రహం**

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు వైద్యుల బృందం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు బస్సు కావాలని అడిగారు. దానికి సంబంధించి కొటేషన్ ఇవ్వమని గత నెల రోజుల క్రితం అడిగాను నెలరోజుల గడువు సరిపోలేదా అంటూ ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సి ఎస్ ఆర్ ద్వారా నిధులను తీసుకువచ్చి వాటిని సరైన విధంగా సమకూర్చేందుకు అధికార యంత్రాంగం కూడా వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కనీస అవగాహన లేకుండా వ్యవహరిస్తే ఎలా అంటూ ఆయన మండిపడ్డారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి ఎమర్జెన్సీ కోసం ఐఓసీ కంపెనీ వారు ఒక కోటి రూపాయలను అందిస్తామని చెప్పారు. వాటిలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఆయా ప్రధాన అంశాలకు సంబంధించి చర్చ జరగకుండానే కేవలం తూ తూ మంత్రంగా నిర్వహించారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు చేపట్టాల్సిన అనేక అంశాలను కనీసం చర్చకు కూడా రానీయకుండా ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన వనరు అయిన ఆదాయ సమీకరణ కోసం చేపట్టాల్సిన అనేక అంశాలను పూర్తిగా పక్కన పెట్టి వాటిని అజెండాలో చేర్చకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండేళ్లు గడుస్తున్న ఇప్పటికీ షిఫ్ట్ ప్రకారం విధులు వైద్య సేవలు అందుబాటులోకి పూర్తిస్థాయిలో రాకపోవడంపై చర్చ కొనసాగించకుండా వదిలేయడంపై ప్రధానంగా విమర్శలు వినిపిస్తున్నాయి. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కేవలం ఆసుపత్రి మాత్రమే పెద్దగా ఉందని సేవలలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం ఏర్పడిందని విమర్శిస్తున్న నేపథ్యంలో వాటిని పెంచేందుకు చేపట్టాల్సిన అనేక అంశాలను చర్చకు కూడా రానీయకుండా వదిలేశారని విమర్శలు ఉద్యోగులలోనే వినిపిస్తున్నాయి.

**సమస్యలతో స్వాగతం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ వర్కర్లకు నెలల తరబడి జీతాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని అటు ఎమ్మెల్యే ఇటు ఎంపీ జిల్లా కలెక్టర్ కు శానిటేషన్ వర్కర్లు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ గోడు వినండి అంటూ తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, డాక్టర్ ఆత్మారాం, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు విశాల ఫెర్రర్, రవి కాంత్ రమణ, తదితరులు పాల్గొన్నారు.





## జాతిపిత సేవలు మరువలేనివి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జాతిపిత సేవలు మరువలేనివి. మహాత్మా గాంధీ భారతజాతికి చేసిన సేవలు మరువలేనివని పుట్టపర్తి వైద్య సిబ్బంది పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని జగరాజు పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జాతిపిత మహాత్మా



గాంధీ వర్ధంతి వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు నివాళులు అర్పించారు . శ్రీ సత్య సాయి జిల్లా వైధ్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేశారు. ఆరోగ్యకార్యకర్తల, ఎమ్మెల్ హెచ్ పి రికార్డులను , ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పని తీరును పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు ప్రజలకు అందించు సేవలను, టెలీ మెడిసన్, గర్బావతులకు, చిన్నపిల్లలకు అందించు సేవలను గురించి విచారించారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్ మునిచంద్రిక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా గణాంక అధికారి కళాధర్, డిపిఎమ్ఓ నాగరాజు, ఐ డి ఎస్ పి సుబ్బారావు సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, పీహెచ్ఈఎన్ లలితకుమారి, సూపర్ వైజర్ చంద్రకళ, ఆరోగ్య కార్యకర్త ప్రమీల,ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## కొత్తచెరువు శ్రీ చైతన్య పాఠశాలలో మత్తు పదార్థాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

### - జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు ..



కొత్తచెరువు మేజర్ న్యూస్ : పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన కొత్తచె రువు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ సీఐ ఇందిర పాల్గొని పలు అంశాలపై పోలీసులు చైతన్యం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధానంగా గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతేకాకుండా... పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ జెపిసి నివేదికకు తెలుగుదేశం సభ్యుల ఆమోదం శోచనీయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగంలో ని ఆర్టికల్ 26 లోని భారత పౌరుల మత స్వేచ్ఛ కు భంగం కలిగించే విధంగా ఉన్న జే పీ సీ నివేదిక ను తెలుగుదేశం సభ్యులు ఆమోదం తెలపడం శోచనీయమని వైఎస్ఆర్ సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లింలకు సంభందించిన వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు గుర్తు తెచ్చుకోవాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్టం వల్ల ముస్లిమేతర వ్యక్తుల ను ముస్లిం వక్ఫ్ సంస్థలలో సభ్యులుగా అనుమతించడం శోచనీయమన్నారు. ఎన్నో మతాలకు నిలయమైన పవిత్ర భారత దేశంలో అన్ని మత సంస్థలు వారి వారి మతాచారాల ప్రకారం వారి సంస్థలను నిర్వహించుకునే హక్కు కలిగి ఉంటారని, పవిత్ర భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న వక్ఫ్ సవరణ చట్టం నివేదికను అడ్డుకోవాలన్నారు. ఈ చట్టం వల్ల భవిష్యత్తు లో ముస్లిం సంస్థలకు ఏ నష్టం వచ్చినా దానికి పూర్తి బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని, కేంద్రం మనుగడకు ప్రధాన మద్దతు గా ఉన్న బాబు ముస్లింలకు న్యాయం చేయాలని ఈ బిల్లును పార్లమెంటులో అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కార్మికుల జీతాల కోసం ఎన్నాళ్లు అడుక్కోవాలి?

### - జిల్లా కలెక్టర్, అర్బన్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో, మెడికల్ కళాశాలలో, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో, నర్సింగ్ కళాశాలలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ తక్షణమే చెల్లించాలని, ఎస్ఐ, ఈపీఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని గురువారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో జరిగే హెచ్ డిఏఫ్ సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ,కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలు ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మెడికల్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి చిరంజీవి,వెంకటేష్, నల్లమ్మ తదితరులు మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఈ సమాజంలో అనేక పద్ధతులు వేరువేరు దారుల్లో జీవనోపాధి సాగిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలు నుండి శానిటేషన్ పనిచేస్తూ చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులు జీవితాలు ఎప్పుడు ఇలాగే ఉంటాయా, కార్మికుల శ్రమను దోచుకుంటూ కార్మికులకు జీతాలు చెల్లించకుండా, ఈఎస్ఐ ఈపీఎఫ్ వారి ఖాతాల్లో జమ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్లను తక్షణమే బ్లాక్లిస్టులో పెట్టాలన్నారు. వారి డిపాజిట్ లను ఆపాలని కలెక్టర్ , ఎమ్మెల్యేను కోరారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఐదు నెలలు వేతనాలు ఒకటేసారి వేయించాలని కోరారు. కాంట్రాక్టర్లు అధికారులు ఏసి రూములో హ్యాపీగా ఉన్నారు. కానీ కార్మికుల బతుకులు ఇలానే మారని జీవితంలో గడుపుతున్నారు. ఇంటి బాడుగులు కట్టుకోలేక, తినడానికి



ఇబ్బంది పడుతూ, కుటుంబ పోషణ బరువెక్కిన హృదయంతో ప్రతిరోజు మానసికంగా కృంగి వారి జీవితాన్ని ఈ పనికి అంకితం చేసిన. సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం ఎందుకు నిదర్శనం. సూపరెంటెంట్ ఎందుకు వీరి సమస్యలు పట్టించుకోవట్లేదని, తక్షణమే మెడికల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి లేనిపక్షంలో ఐదో తేదీ నుండి సామూహింగా సెలవులు పెట్టి దశలవారి ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని అధికారులను హెచ్చరించారు. జీతాలు జీతాలు అని ప్రతిరోజు అడుక్కోవాలా... కుటుంబ భోజనం కష్టమైందయ్యా.. మా జీవితాలు ఇంతేనా.. మేము చేసిన కష్టానికి జీతాలు ఇవ్వండి అయ్యా... అని ప్రతిరోజు కార్మికులు బోరున వినిపిస్తున్నారు... ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి మనోహర్, ప్రశాంత్,రామాంజనేయులు, భార్గవి,మంజుల, లక్ష్మీదేవి వన్నూరు సాహెబ్, ప్రశాంత్, ధనలక్ష్మి, శేఖర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ వాయిదా

### - కౌన్సిలర్లకు అభిప్రాయం తెలుసుకోకుండా బడ్జెట్ ఎలా ప్రవేశపెడతారు
### - అధికారులపై మండిపడిన కౌన్సిలర్లు - ప్రతినెలా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి





కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి మున్సిపల్ కి సంబంధించి 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ను కౌన్సిలర్లు వాయిదా వేయడం జరిగింది. గురువారం పట్టణం లోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు చైర్ పర్సన్ నజీ మున్నిసా అధ్యక్షతన మున్సిపల్ బడ్జెట్, సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పట్టణ అభివృద్ధిపై కౌన్సిలర్లు అభిప్రాయం లేకుండా బడ్జెట్ తీర్మానం ఎలా ప్రవేశపెడతారంటూ పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. సమావేశం లో ముందుగా అధికారులు మున్సిపల్ అభివృద్ధిపై అజెండాను వివరించారు. సందర్భంగా బడ్జెట్ అంశంపై తీర్మానాన్ని కౌన్సిలర్లు వ్యతిరేకించారు. కళ్యాణ్ కుమార్, కె ఎస్ షబ్బీర్ లు మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి సమావేశం నిర్వహిం చని సమావేశం ఇప్పుడు ఎందుకు నిర్వహిస్తున్నారని అధికారులను నిలదీశారు. అభివృద్ధి పనులపై కౌన్సిలర్లకు తెలియకుండా మీరు బడ్జెట్ ఎలా ప్రవేశపెడతారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వార్డుల పరిధిలో సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కరించకుండా మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, తమ వార్డు ప్రజలకు తాము సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ స్పందిస్తూ ప్రతి ఒక్క వార్డుకు అభివృద్ధి పనుల కోసం సమానంగా విధులు కేటాయించామని పేర్కొ న్నారు. అనంతరం సమావే శంలో పలు అంశాలపై కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. 4 నెలల నుంచి అభివృద్ధిపై చర్చ జరపలేదని ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని కౌన్సిలర్లంతా అధికారులను గట్టిగా నిలదీశారు. మా వార్డుల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తూ నిధులు కేటాయించక పోవడం దారుణమని విమర్శించారు. అజెండాలో పొందుపరిచిన అభివృద్ధి పనులకు కౌంటర్లు ఏకాభ్రాయం తెలపడంతో కొన్ని అంశాలను ఆమోదం తెలిపారు. సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశం అనంతరం టిడిపి కౌన్సిలర్లు ఎం ఎన్ ఫయాజ్, ఆల్ఫా ముస్తఫా మీడియా తో మాట్లాడుతూ వైసిపి కౌన్సిలర్లు బడ్జెట్ ను ఆమోదింప చేయకుండా వాయిదా వేయించడానికి తప్పుపట్టారు. బడ్జెట్ కనుక ఆమోదం పొంది ఉంటే మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నిధులు 75 కోట్లు మంజూరయ్యవని, ఈ నిధులతో మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు జరిగేవని, అలాగే 19 కోట్లు మున్సిపాలిటీలో నిల్వ ఉన్న నిధులు కలిపి 92 కోట్లు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరిగే వన్నారు. 2025 -26 బడ్జెట్ ఆమోదం పొందకపోవడం వైసిపి కౌన్సిలర్లే బాధ్యత వహించాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ స్పందించి తిరిగి మూడు రోజుల్లో బడ్జెట్ సమావేశాలు పెట్టాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ ఆమోదం పొందితే తద్వారా మళ్లీ ఆర్థిక సంఘం నిధులు అభివృద్ధికి వినియోగించేలా సహకరించాలన్నారు. ఈ నిధులలోనే కదిరి పట్టణానికి చెర్లోపల్లి ప్రాజెక్టు నుండి నీటి సరఫరా కోసం 25 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. కదిరి పట్టణ అభివృద్ధి కోసం కౌన్సిలర్లంతా బడ్జెట్ సమావేశాలు మళ్లీ నిర్వహించి ఆమోదం పొందేలా వ్యవహరించాలని వారి డిమాండ్ చేశారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

తాడిమర్రి, మేజర్ న్యూస్ బీ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట రంగారావు గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు బీసీ, ఈబీసీ ,కాపు (బలిజ) కులముల వారు 2024- 25 ఆర్థిక సంవత్సరమునకు స్వయం ఉపాధి పథకం జనరిక్ మెడికల్ షాపులకు, బి ఫార్మసీ, డి ఫార్మసీ చేసిన బీసీ,ఈ బీసీ నిరుద్యోగ యువతకు పథకములు సంబంధించిన రుణములు ఏపీ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ నందు ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ ఆదాయ ధ్రువీకరణ పత్రములతో సంబంధిత మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కలదని ఈ రుణాలకు ఈనెల 30 నుండి ఫిబ్రవరి 7 వరకు అవకాశం కల్పించారని తాడిమర్రి మండలంలో ఉన్న బ్యాంకులకు సంబంధించిన వివిధ రుణాలకు సంబంధించిన యూనిట్లు మొత్తం బీసీ కులముల వారు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ హరిజన సూరి (32) అనే వ్యక్తి మృతి చెందాడు. గత నెల 29న గురుకుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన అతనిని గమనించిన కుటుంబ సభ్యులతో అనంతపురం ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలుకు తరలించారు. అక్కడ పూర్తిస్థాయిలో కోలుకున్న తర్వాత 15 రోజుల క్రితం అతనిని డిశ్చార్జ్ చేశారు. బుధవారం రాత్రి అతనికి ఫిట్స్ రావడంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. దీంతో గమనించిన వైద్యులు మెరుగైన వైద్య సేవల కోసం అత్యవసర వైద్య విభాగానికి తరలించారు. అతను చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



తాడిమర్రి, మేజర్ న్యూస్ : శాఖా గ్రంథాలయము తాడిమర్రి నందు గ్రంథాలయంధికారి శీనా నాయక్ ఆధ్వర్యంలో మన జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి ఘనగా నిర్వహించారు . సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయన పాఠకులకు ఉద్దేశించి మాట్లాడుతూ అహింస పరమో ధర్మః చెప్పిన మహాత్ముడు ప్రాత:స్మరణీయుడని, అహింసా, సత్యాగ్రహం సిద్ధాంతాలతో దేశ ప్రజలను ఐక్యపరిచారని, స్వాతంత్ర పోరాటంలో భాగంగా ఆయన పలుమార్లు జైలుకు వెళ్లాల్సి వచ్చిన వెన్నుచుపని వీరుడని, దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని గుర్తించేందుకు గాంధీజీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటారుఅన్నారు. ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో విద్యార్థులు , గ్రంథాలయ పాటకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రంగోలి విజేతలకు బహుమతులు అందజేత



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సంక్రాంతి, రిపబ్లిక్ డే పర్వదినాలను పురస్కరించుకొని అనంతపురం కళ్యాణ్ దుర్గం బైపాస్ నవభారత్ పాఠశాలలో విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించారు. చక్కటి రంగవల్లులతో విజేతలుగా నిలిచిన విద్యార్థినీలను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు. రంగవల్లులు హైందవ సంస్కృతిలో భాగమన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత కూడా పెంపొందుతుందని పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి తరలిరండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న హైదరాబాదులో నిర్వహించే వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి సాకే లింగమయ్య, దళిత స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి మారుతి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు పోరాడుతున్నారని, త్వరలోనే ఎస్సీ వర్గీకరణ కల నెరవేరనుందని, ఈ క్రమంలోనే మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.

# నిరుద్యోగ సమస్యపై పోరాటాలు చేద్దాం

### - కదిరిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభ



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : దేశంలో నిరుద్యోగం తాండవం చేస్తుందని నిరుద్యోగ సమస్య కోసం పోరాటాలు చేద్దామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ అన్నారు. గురువారం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా సంతోష తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరై జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో మతవాదుల శక్తులు పెరుగుదలతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటితోందని వాపోయారు. దేశ రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్న వారిని తిప్పి కొట్టాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ దేశ సంపదను ఆదాని, అంబానీ ల చేతుల్లో పెట్టారని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు పొందాలని సామాజిక న్యాయం, సమానత్వం, అనగారిన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్ కే దక్కుతుందన్నారు. ఇప్పటికే 22 ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపద నలుగురు చేతుల్లో ఉందని విమర్శించారు. రాయలసీమ ప్రాంతాన్ని ఎడారి ప్రాంతంగా మార్చడానికి సన్నాహాలు చేస్తుంటే రాయలసీమలోని బిజెపి నాయకులు ప్రశ్నించకుండా ఏం చేస్తున్నారని నిలదీశారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంజన బాబు, నాయకులు మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కదిరప్ప, కాటమయ్య, పవన్ కుమార్,రమణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఈ కళాశాలలో విద్యార్థులే స్వీపర్లు..!

### - చదువు రావాలంటే చెత్త ఊడ్చాలి - ఇదీ కళాశాల ప్రిన్సిపాల్ తీరు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మీకు బాగా చదువు రావాలంటే తొలుత చెత్తను ఊడ్చండి..... అంటూ ఆ ప్రిన్సిపాల్ విద్యార్థులకు చదువు నేర్పడానికి రాష్ట్రంలో నే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ విధానాన్ని అమలు చేయడంలో సంబంధిత ప్రిన్సిపాల్ డాక్టరేట్ పొందారోచ్ ...అలాంటి ప్రిన్సిపాల్ వివరాలు మీకూ తెలుసుకోవాలని ఉందా... అయితే చదవండి

రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి. ఆమె ఈ మధ్య కాలంలోనే బదిలీ పై ఈ కళాశాల ప్రిన్సిపాల్ గా వచ్చారు. ఇంకో రెండు నెలల్లో విద్యార్థులకు ఫబ్లిక్ పరీక్షలు రానున్న సందర్భంలో ...విద్యార్థులకు ఆమె ఈ విధంగా స్పెషల్ క్లాసుల ద్వారా కొత్త తరహా లో తరగతులు బోధిస్తున్నారు. ఈ ఘటనకు ఫిదా అయిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ ఫోటోలు తీసి మీడియా కు సమాచారం చేరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపాల్ అయి ఉండి ఆమె స్వయంగా ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో చీపుర్లు పట్టించి చెత్తను ఊడ్పించడం ఎంతవరకు సమంజసమో విద్యాశాఖ ఉన్నతాధికారులే చెప్పాలన్నారు.

పబ్లిక్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్న సందర్భంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థులకు పటిష్టంగా చదువులు చెప్పేలా ఉండాల్సిన సమయంలో సాక్షాత్తు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సమక్షంలోనే విద్యార్థినీ విద్యార్థుల చేత కళాశాల మొత్తం చీపురులతో చెత్త (కసువు)ను క్లిన్ చేయించడం



జరిగిందని తెలిపారు. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్ ని వివరణ కోరగా విద్యార్థులే చీపురులు తీసుకొని ఊడ్చుకొని క్లీన్ చేసుకున్నారంటూ మాట దాటవేశారన్నారు. కళాశాలలో స్వీపర్లు లేరా కళాశాల నిర్వాణ బాధ్యతల్లో విద్యార్థులు పనిచేస్తే ఇక ఆమె ఎందుకు ? స్వీపర్స్ ఎందుకు ? ఈ ప్రభుత్వాలు ఎందుకు ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు దగ్గరకు వస్తున్న సందర్భంలో చదువులు చెప్పకుండా ఇలాంటి పనులు ఎలా చేయిస్తారని ప్రశ్నించారు. వెంటనే ఉన్నతాధికారులు ఈ ఘటన పై విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి ని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలనీ ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేయడానికి సమాయత్తం అవుతామని హెచ్చరించారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

### - విద్యార్థి సంఘం నాయకులు పిలుపు



హిందూపురం మేజర్ న్యూస్:- జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి సంఘం నాయకులు గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘము నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతు అనంతపురం సోమల దొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ.చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన పై సమగ్రమైన విచారణ చేసి నారాయణ కళాశాల సీజ్ చేయాలని మంత్రి నారాయణ ను మంత్రి పదవి నుంచి తొలగించాలని విద్యార్థుల పై నారాయణ కళాశాలలో ఫీజులు వేధింపులు ఆపాలని గత వారం రోజుల నుండి అనేక రూపాలలో పోరాటాలు జరుగుతున్న పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాల సీజ్ కేసు నమోదు చేయడం లేదు. దీనిని నిరసిస్తూ శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ ప్రకటించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చంద్రశేఖర్, నరసింహమూర్తి, హసేన్, మంజునాథ్, హుస్సేన్, నరేష్ ఆఫ్రిద్ ,రాజు పాల్గొన్నారు.

## కల్యంలో గ్రామ సభ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో త్వరలో జరగబోయే ఆంజనేయ స్వామి రథోత్సవం పై గ్రామస్తులతో, చర్చించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. అనంతరం గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమేశ్వర, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తాడిపత్రిలో రెండు రోజుల అండర్-16 టెస్ట్ మ్యాచ్

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఈ మ్యాచ్ లో తాడిపత్రి ఆర్ డి టి సబ్ సెంటర్ వర్సెస్ అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ జట్ల మధ్య జరిగింది. మొదట టాస్ గెలిచిన అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 68.1 ఓవర్లలో 434 పరుగుల భారీ స్కోరు సాధించింది ఆల్ అవుట్ అయింది. జట్టులోని పంకజ్ 158 పరుగులు సాధించాడు, మరొక బ్యాట్స్మెన్ సంజయ్ 162 పరుగులు సాధించాడు.తాడిపత్రి బౌలర్లలో సమీర్ మూడు వికెట్లు సాధించాడు, శ్రీశాంత్ , మిరాన్ రెండు వికెట్లు సాధించారు.435 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తాడిపత్రి ఆర్టీసీ సబ్ సెంటర్ జట్టు బ్యాటింగ్ చేపట్టి 83.5 ఓవర్లలో 341 పరుగులు సాధించి ఆల్ అవుట్ అయింది. జెట్ లోని సందానే 159 పరుగులు సాధించాడు అలాగే రిశి వరుణ్ 56 పరుగులు సాధించాడు. అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ జట్టులోని సంజయ్ మూడు వికెట్లు సాధించాడు, దేవాన్ష్ ,లిఖిత్, కిరణ్ కుమార్ చెరో రెండు వికెట్లు సాధించారు, అనంతపూర్ అకాడమీ జట్టు రెండవ ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ 111/2 14 ఓవర్స్ అనంతపురం అకాడమీ జట్టులోని



పంకజ్ (158 పరుగులు) సంజయ్ (162 పరుగులు) సందానీ (159 పరుగులు) రిషి వరుణ్ (56 పరుగులు)

దేవాన్స్ 48 పరుగులు సాధించాడు, కిరణ్ కుమార్ 42 పరుగులు, రెహాన్ 18 నాటౌట్ గా నిలిచాడు, మ్యాచ్ డ్రా కావడం జరిగింది. అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్ లో ముందంజలో ఉంది, ఇరు జట్ల ప్లేయర్లకు, తాడిపత్రి క్రికెట్ సెక్రటరీ సాదిక్ వలి, అనంతపూర్ అకాడమీ క్రికెట్ కోచ్ యుగంధర్ రెడ్డి, ఆర్ కుమార్, నరేష్, తాడిపత్రి క్రికెట్ కోచ్ భార్గవ్, తాడిపత్రి సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

# మహాత్మునికి నివాళులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా.. గురువారం నగరంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణంలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశులు, టీడీపీ సీనియర్ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్నల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ వారితో శాంతియుతంగా సత్యాగ్రహాలు చేసి పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన వ్యక్తి మహాత్మా అని కొనియాడారు. అలాగే కూటమి ప్రభుత్వంలో అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, వెంకటరాముడు, బాషా, లక్ష్మన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్‌కు సత్కారం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ నగరంలో బీజేపీ జిల్లా అధ్యక్షుని వ్యక్తిగత కార్యాలయంలో కూటమి ప్రభుత్వంలో బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షునిగా బీసీ నాయకుడైన కొనకొండ్ల రాజేష్‌ను నియమించిన సందర్భంగా.. టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశులు, టీడీపీ బీసీ సీనియర్ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్నల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతి విషయంలో కూడా బీసీలకు పెద్దపీట వేసిందని, అలాగే కొనకొండ్ల రాజేష్ గతంలో చేసిన సేవలను గుర్తించి నామినేట్ పదవులలో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, వెంకటరాముడు, సుధాకర్, బాషా, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



## మరో వందేళ్లయినా మనం గాంధీజీ సూచించిన మార్గంలోనే పయనిస్తాం

**– జాతిపిత మహాత్మా గాంధీజీ 77వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**– జడ్పీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి నివాళి**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : మరో వందళ్లైనా మనమంతా జాతిపిత మహాత్మా గాంధీజీ సూచించిన మార్గంలోనే పయనించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. జడ్పీ కార్యాలయం ఆవరణంలో జరిగిన మహాత్మా గాంధీజీ 77వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, హిందూపురం ఎంపీ పార్థసారథి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలోపాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అన్ని దేశాలు గాంధీజీ చూపిన మార్గంలోనే పయనిస్తున్నాయన్నారు. శాంతి అహింసతో ఏదైనా సాధించవచ్చని ఆయన నిరూపించారని ఆయన ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

## పేకాట డిఆర్ఓపై చర్యలు తీసుకోమంటే అరెస్టు చేస్తారా..? సాకే హరి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ సమావేశం లోనే ఆన్ లైన్ పేకాట ఆడిన డిఆర్ఓపై చర్యలు తీసుకోవాలంటే అక్రమంగా అరెస్టు చేస్తారా అని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. గురువారం నగరంలోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను సాకే హరి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని నగర డిఎస్పీ శ్రీనివాసులు సిఐలు శ్రీకాంత్,శాంతి లాల్ సాకే హరిని అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టులు ఇబ్బందులు ఎన్ని ఎదురైనా డిఆర్ఓ మలోలపై చర్యలు తీసుకునేంత వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మణ, రామకృష్ణ, బాబు, వెంకటేష్, సాయి,కేశవ, కుళ్లాయప్ప, మురళి,నాగేంద్ర,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ కన్నా జన్మదిన వేడుకలు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణానికి చెందిన జర్నలిస్ట్ కన్నా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కన్నా జన్మదిన సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని జర్నలిస్టుల మిత్రుల ఆధ్వర్యంలో బుధవారం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిత్యం పోరాడుతూ జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పరితపించే స్నేహశీలి మృదు స్వభావి మా మిత్రుడు కన్నా అని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు వెంకటరామిరెడ్డి, ఎర్రి స్వామి పుల్లయ్య, పరశురాం, మధు, దిలీప్, స్వతంత్ర మధు, నరేంద్ర, రమేష్ బాబు, తదితరు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : ఎస్ఐ నరసింహుడు



తలుపుల, మేజర్ న్యూస్: ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై నరసింహుడు వాహనదారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో సమీపంలోని తలుపులుకదిరిక రహదారిపై ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపాన ద్విచక్ర వాహనదా రులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివార ణలో భాగంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనం పరిమిత వేగంతోనే నడపాలని.. వాహనం నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యులను గుర్తించుకొని వెళ్లాలని సూదించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు నాశనానికి కేంద్రం కుట్ర

**– సవరణ బిల్లు కసరత్తు తక్షణం నిలుపుదల చేయాలి**

**– వైసిపి మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్**



అనంతపురం, మేజర్ న్యూస్: మైనారిటీలకు ప్రాణప్రదమైన వక్ఫ్ బోర్డును నాశనం చేయాలనే ఉద్దేశంతో కేంద్రం కుట్రలు చేస్తుందని అనంతపురం వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొగల్ సైపుల్లా బేగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం వైస్సార్సీపీ అనంతపురం జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మైనార్టీల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్స్ బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆరో పించారు. వక్ఫ్బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మత వ్యవహారా లను ఆచరించడంలో రాజ్యాంగంలోని 26వ అధికరణం కింద పౌరులకు లభించిన స్వేచ్ఛకు ఇది విరుద్ధమని మండి పడ్డారు .హిందువుల దేవాదాయ-ధర్మా దాయ పరిషత్తులు, సిక్కుల బోర్డులు, క్రైస్తవుల బోర్డుల్లో ఆయా మతాలవారు తప్పిస్తే వేరే మతా లవారు లేనప్పుడు ముస్లింల విషయంలోనే అలా చేయాలనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మసీదుల్నీ కోల్పోవాల్సి వస్తుందని సవరణలు వక్స్ ప్రయోజనాల కోసం చేసినవి కావనీ, ఇవి వక్స్ బోర్డుల్ని నాశనం చేసి కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని పెంచే బిల్ అని ఆరోపిం చారు. ఖాళీ చేయించిన ఆస్తుల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. ముస్లింలు తమ మసీదులనూ కోల్పోవాల్సి వస్తుందని, దీనికి అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులు గురించి తెలియజేశారు. ముఖ్యంగా రైతులకు సాగునీటిని అందించినందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. శింగన మల నియోజకవర్గ పరిధిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరిస్తూ,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు బాగా కృషి చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధికి సహకరిస్తాం

**– జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**అనంతపురము మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంత జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు.గురువారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరం లో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హిందూపురం ఎంపీ, బీకే.పార్థసారథి,ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ మంగమ్మ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు,జెడ్పీ సీఈఓఆర్.రామచంద్రారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఉమ్మడి అనంత జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. తను తాను ఎలాంటి పక్షపాతం లేకుండా 63 మండలాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేశామని చెప్పారు. అగలి మండల జడ్పిటిసి 15 రోజుల క్రితమే నివేదికలిచ్చారని వాటిని పరిశీలించి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఆ మండలం పై తనకు ఎలాంటి పక్షపాతం లేదని,ఆమండలానికి మరిన్ని నిధులను కూడా నివేదికలను పరిశీలించి ఇవ్వడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత మాట్లాడుతూ, సూపర్ సిక్స్ అమలు చేసే బాధ్యత తమకూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 3000 నుంచి రూ. 4 వేలకు పెన్షన్లను పెంచారని,అలాగే దివ్యాంగులు తదితరులు కూడా పింఛన్లను పెంచారని, క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటవ తేదీనపెన్షన్ అందిస్తున్నామని, ఆ రోజున ప్రభుత్వ సెలవు ఉంటే ఆ తేదీకి ముందు రోజే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. అలాగే దీపం-2 పథకాన్ని కూడా అమలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన అప్పులను కూడా తీరుస్తూ తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోందన్నారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అమరావతి, పోలవరం పనులను గాడిన కూడా పెడుతున్నామన్నారు. గతంలో వైసిపి పాలనలో సర్పంచ్ లకు నిధులను కూడా ఇవ్వకుండా ఆ నిధులను దారి మళ్ళించారన్నారు. దాన్ని తిరిగి తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్పంచులకు నిధులు మంజూరు చేశామన్నారు. కనుక అందరి సభ్యులు అభివృద్ధికి సహకరించాలని అవసరమైతే మరిన్ని నిధుల ను కూడా తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే






సభ్యులు ఆరోపిస్తున్నట్టుగా తాము ఎలాంటి అభివృద్ధి పనులను ఆపడం లేదన్నారు.

ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసు లు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించేలా జిల్లాప్రజా పరిషత్ సమావేశాల్లో చర్చించాలన్నారు. ఇక్కడ పార్టీలకతీతంగా ప్రజాసమస్యలు ప్రస్తావించా లన్నారు .ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలో నిర్మాణాత్మక సూచనలను సభ్యులు ఇవ్వాలన్నారు. సభ్యుల హక్కులు, విధులు సజావుగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. 2019 -24 సంవత్సర మధ్యకాలంలో గత ప్రభుత్వం పంచాయతీలకు ఎన్ని నిధులు ఇచ్చాయో అధికారులు వద్ద సమాచారం ఉంటే తెలియచెప్పాలన్నారు. తమ ప్రభుత్వం కంది రైతులకు క్వింటాకు రూ.7550 చొప్పున మద్దతు ధరను ఇస్తోందని,అది మార్కెట్ ధర కన్నా అదనంగా రూ.1000ఇస్తోందని,దీనిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 70 వేల మెట్రిక్ టన్నుల కంది దిగుబడి వస్తోందని, ప్రస్తుతం ఏడు వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రైతులు వద్ద బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే కందిపప్పు లో తేమశాతం 12 శాతం తప్పనిసరిగా ఉండాలన్న నిబంధనను వీలైతే 14 శాతానికి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.హిందూపురం ఎంపీ బీకే.పార్థసారథి మాట్లాడుతూ, జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలను అధికారులు నోట్ చేసుకోవాలని , వాటిపై తదుపరి సమావేశంలో సమాధానాలు చెప్పాల న్నారు. తమ ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా నెరవేస్తామని తెలిపారు. తమ నాయకుడు దారి తప్పిన వ్యవస్థ లన్నింటిని గాడిని పెడు ున్నారన్నారు. వేసవికాలంలో రానున్న నీటి ఎద్దడి నివా రించేందుకు జిల్లాలో ఉన్న వాటర్ ప్లాంట్ అన్నింటిని మరమ్మతులు చేయించాలన్నారు. అందుకు సంబంధించి నిధులను ఆయా గ్రామపంచాయతీ, మండల, జడ్పీ నిధుల నుండి చేపట్టాలన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులను తెస్తున్నామని వాటిని వెచ్చించేందుకు గల నియమ నిబంధనలను అధికారులు తెలియచెప్పాలన్నారు. సోమందేపల్లి మండలం చల్లపల్లి చెరువు కింద 700 ఎకరాల్లో రైతులు వరి వేశారని, గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని అందించాల్సి ఉంటుందన్నారు. అందుకు సంబంధించి కాలువ మరమ్మతులు కూడా చేపట్టి పంటలను కాపాడాలన్నారు. 2014 -19 సంవత్సర మధ్యకాలంలో ఎన్ ఆర్ఈజిఎస్



కింద పనులు చేపట్టిన వారికి ఇంతవరకు నిధు లు అందజేయలేదని, అవి పెండింగ్లో ఉన్నా యని వాటిని చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ కింద గత ముఖ్యమంత్రి ఫోటోలనే ఉంచారని, వాటిని వెంటనే తొలగించాల న్నారు. కందుల కొనుగోలు కేంద్రాలను ఎన్ని ఏర్పాటు చేశారో అధికారులు తెలియ చెప్పాలన్నారు. మడకశిర ఎమ్మెల్యే యం.యస్.రాజు మాట్లాడుతూ, సవేరా ఆసుపత్రి నందు సీఎం రిలీఫ్ ఫండ్ కింద బిల్లులు ఇవ్వమన్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తమ నియోజకవర్గంలో 108 అంబులెన్స్ పనిచేయటం లేదని వాటిని మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తమ ప్రభుత్వం గత ఆరు నెలలుగా అభివృద్ధి పనులను చేపడుతూ వస్తోందన్నారు. గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి పని చేయకుండా ఉండలేదన్నారు.నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ ద్వారా 161 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెస్తోందని, ఇందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టా లన్నారు. ఆ తీర్మానాన్ని అనంతపురం ఎమ్మెల్యే బల పరచగా, హిందూపురం ఎంపీ,ప్రభుత్వ విప్, మంత్రి మద్దతు పలికారు.ఆ తీర్మానాన్ని సభలో ఆమోదించడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ సభకు తెలియజేశారు. బెలుగుప్ప ఎంపీపీ మాట్లాడుతూ, తమ ఆసుపత్రికి డాక్టర్ రావడంలేదని ఆ ఆసుపత్రిలో డాక్టర్ ను అందు బాటులో ఉంచాలన్నారు. అనంతపురం జడ్పి టిసి మాట్లాడుతూ, 108 అంబులెన్స్ లలో వెంటిలేటర్ సౌకర్యం లేదని అది వెంటనే కల్పించాలన్నారు.నార్పల జడ్పిటిసి మాట్లాడుతూ,అనంత ప్రభుత్వ సర్వజన హాస్పి టల్ లో దంత చికిత్సలు అందించాలని కోరారు. హిం దూపురం జడ్పిటిసిమాట్లాడుతూ, హిందూపురం ఆసుప త్రిలో గైనకాలజిస్ట్ ఉన్నప్పటికీ డెలివరీలు చేపట్టకుండా అనంతపురం ఆస్పత్రికి రెఫెరల్ చేస్తున్నారన్నారు. వజ్రకరూర్ ఎంపీపీ మాట్లాడుతూ,తమ మండలంలోని ఆసుపత్రి నిర్మించామని, బిటిపి తండాలో గిరిజనులు వైద్య పరంగా అనేక ఇబ్బందులు గురవుతు న్నారని, ఒక డాక్టర్ ,ఇద్దరు నర్సులను తమ ఆసుపత్రికి కేటాయిం చాలని కోరారు.బ్రహ్మసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ, నీరు-చెట్టు కింద చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించలేదని ,వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. గుమ్మగట్ట ,కళ్యాణదుర్గం, ధర్మవరంలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేదని వారిని కూడా ఏర్పా టు చేయాలని కోరారు. కదిరి జడ్పిటిసి మాట్లాడుతూ, మండలంలో పనులు చేపడుతుంటే కార్యకర్తలు ఆపేసా రని తెలిపారు. అగిలి జడ్పిటిసి మాట్లాడుతూ, గత మూడు సంవత్స రాలుగా తమ మండలానికి ఎలాంటి నిధులను మంజూ రు చేయలేదని తెలిపారు. చిలమత్తూ రు మండల జడ్పి టిసి మాట్లాడుతూ మా మండలంలో రెగ్యులర్ అధికారు లు లేరని, ఇన్చార్జిలు కొనసాగుతు న్నారని,అక్కడ రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరారు. అలాగే కంది పంట పండించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందివ్వాలన్నారు.మరొక జడ్పిటిసి మాట్లాడు తూ, జిల్లా కేంద్ర కార్యాలయంలో పనుల నిమిత్తం ఇతర మండలాల నుంచి వచ్చే జిల్లా పరిషత్ సభ్యులకు జిల్లా పరిషత్ అతిథి గృహం అందుబాటులో లేవని, వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టి సభ్యులు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కలుగ జేసుకుంటూ జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని అందు బాటులోకి తీసుకొస్తామని తెలిపారు.విడపనకల్లు జడ్పి టిసి మాట్లాడుతూ, తమ ప్రాంతంలో వెళ్లే పల్లె వెలుగు బస్సు కు కండక్టర్ లేదని, ఇటీవల ఒక అబ్బాయి బస్సు కిందపడి చనిపోయారని, ఇది పునరావృతం కాకుండా ఒక కండక్టర్ నియమించాలని కోరారు.

# న్యాయం కోసం పోరాడితే.. కేసులు బనాయిస్తారా..?

- నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. - ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ ను సస్పెండ్ చేయాలి...
- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని నిర్మిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన
- నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ కు పిలుపు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి బలవన్మరణానికి పాల్పడడంతో న్యాయం చేయాలని పోరాడుతున్న విద్యార్థి నాయకులపై పోలీసులు కేసులు బనాయిస్తున్నారని విద్యార్థి నాయకులు ధ్వజమెత్తారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఐక్య విద్యార్థి నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని... నారాయణ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న ఆర్ ఐ ఓ వెంకటరమణా నాయక్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ కు ఐక్య విద్యార్థి నాయకుడు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతురాయుడు, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి



సురేష్ యాదవ్, వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ఐక్య విద్యార్థి సంఘం నాయకులు చందు, గిరి, హేమంత్, సాయి, అజయ్ కార్తీక్ యశ్వంత్ సోము గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన జిల్లా తెలుగునాడు యూనియన్ కమిటీ

**– తెలుగునాడు 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఏపీ తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 2025 వ సంవత్సరం యూనియన్ క్యాలెండర్ ను అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్ చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల నరసింహులు ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున ఎమ్మెల్యే దగ్గుపాటికి శాలువా కప్పి సన్మానించి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెడికల్ అండ్ హెల్త్ శాఖలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి శివయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ, శివ ప్రసాద్, నాగశంకర్, కిరణ్ కుమార్, హరి కృష్ణ, లావణ్య, కుమారి బాయి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి..

**– ఎంపీడీవో రఘునాథ్ గుప్త**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ తో అందిస్తున్న స్వయం ఉపాధి రుణాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఒక ప్రకటన లో తెలిపారు. కమ్మ, కాపు,ఈ బి సి, బీసీ వర్గాలకు నిర్దేశింపబడిన యూనిట్లకు దరఖాస్తు చేసుకోవాలని, స్వయం ఉపాధి లక్ష్యంగా యువతకు తోడ్పాటుగా బ్యాంకు లింకేజీ ద్వారా అగ్రవర్ణాలకు సైతం అవకాశం కల్పిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీ రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నంతవరకు మహాత్ముని సేవలు చిరస్మరణీయం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో దాతలు పోలేపల్లి చంద్రశేఖర్ ,శకుంతలాదేవి దంపతులిచే ప్రతిష్టింపబడిన మహాత్మా గాంధీ విగ్రహానికి గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం శాంతియుతంగా పోరాటం చేసి స్వాతంత్రం తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారని ఆయన కృషి వల్లనే బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగిందని కొనియాడారు. ఎవరు పైన జయించాలంటే శాంతియుతంగానే పోరాటాలు చేయాలని అసత్యం అహింస ద్వారా సాధించడం సాధ్యం కాదని నిరూపించారన్నారు. ఇలాంటి మహనీయుడు భారతదేశంలో పుట్టడం మనం చేసుకున్న గొప్ప వరం అని పేర్కొన్నారు. నేటి యువత ఆవేశాలకు పోయి హింసా మార్గంలో నడుచుకుంటూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గంలో నడుచుకొని విజయాన్ని సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు చెన్నకృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు తల్లం మల్లికార్జున, రేణిగుంట్ల కోన శేఖర్ గుప్తా, బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వనజ పాల్గొన్నారు.

## ఎద్దుల బండిని ఢీకొన్న బొలెరో వాహనం..

**– ఎద్దు మృతి**



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పరాకూవాండ్లపల్లి వద్ద జాతీయ రహదారి 42 నందు గురువారం ఎద్దుల బండిని బొలెరో వాహనం ఢీకొని ఒక ఎద్దు మృతి ఒక వ్యక్తికి గాయాలైనా సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే తనకల్లు కి చెందిన వెంకటరమణ తన ఎద్దుల బండితో పరాకువాండ్లపల్లి నుండి తనకల్లుకు వస్తుండగా.. తనకల్లు నుండి కదిరి వైపు వెళ్తున్న బొలెరో ఏ 34సి 9415 నెంబర్ గల వాహనం చెరువు కట్ట సమీపం లో ఎద్దుల బండిని వేగంగా ఢీ కొనడంతో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దుల బండి యజమాని వెంకటరమణ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎస్సై గోపి సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రహదారి భద్రతే జీవితానికి రక్ష : కదిరి ఎంవిఐ



**నల్లమాడ మేజర్ న్యూస్ :** రహదారి భద్రతే జీవితానికి రక్ష అని నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి, కదిరి ఎంవిఐ వరప్రసాద్ తెలిపారు. వారు మాట్లాడుతూ చాలా మంది చిన్న పిల్లలు వాహనాలు నడుపుతున్నారని అది నేరం అని తెలిపారు. అలాగే మీ తండ్రి టూ వీలర్ నడపడానికి వెళు తుంటే తలకు హెల్మెట్ వేసుకోవాలని సూచించాలని అది ఎలాంటి ప్రాణాపాయం లేకుండా కాపాడుతుం దని తెలపాలన్నారు. అందరూ రహదారి భద్రత సూచనలు పాటించాలన్నారు.అంతేకాకుండా వాహన డ్రైవర్లు ఎప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని అలాగే హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే లాభాల గురించి ప్రమాదం గురించి వివరించారు. కదిరి వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఎం వి ఐ.ఏవి ఎం ఐ రాజేష్ లు మాట్లాడుతూ మనకు నాలుగు రకాల రవాణా సౌకర్యాలు ఉన్నాయని, అందులో మనం ఎక్కువగా రోడ్ ప్రయాణం ఎక్కువగా వినియోగించుకుంటాం కాబట్టి ఎక్కువగా ప్రమాదాలు రోడ్ మీదనే జరుగు తాయి అని అందువల్ల ప్రతి ఒక్కరు రహదారి సూచనలు పాటించి ప్రమాదాలు నివారించాలని తెలిపారు. ప్రజల చేత, వాహన డ్రైవర్స్ చేత మానవ హారం ఏర్పాటుచేసి రహదారి భద్రత మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాత బాలాజీ పాఠశాల కరస్పాండెంట్ స్వర్ణలత, విద్యార్థులు, సిబ్బంది గ్రామ ప్రజలు, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# జడ్పీ సమావేశంలో వాట్సాప్ గవర్నెన్స్ పై ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**– తీర్మానాన్ని అడ్డుకున్న వైసీపీ సభ్యులు – వైసీపీ సభ్యుల తీరుపై ఎమ్మెస్ రాజు మండిపాటు**





**మడకశిర, మేజర్ న్యూస్ :** అనంతపురం జెడ్పీ సర్వసభ్య సమావేశం కార్యక్రమాన్ని గురువారం అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి హాజరయ్యారు. అనంతరం ఈ సమావేశంలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సాప్ గవర్నన్స్ పై ధన్యవాద తీర్మానాన్ని ఎమ్మెల్యే రాజు గురువారం జడ్పీ సమావేశం లో ప్రవేశపెట్టారు. అనంతరం ధన్యవాద తీర్మానం పై వైసిపీ సభ్యులు వ్యతిరేకిస్తూ, ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో వైసీపీ సభ్యుల ప్రవర్తనపై ఆయన అసహనం వ్యక్తం చేస్తూ, సభ్యుల తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. . ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని అభినందించాల్సిన సభ్యులు.. వ్యతిరేకించడం సరికా దన్నారు . గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రజలకు మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకిం చే అర్హత వైసీపీ సభ్యులకు లేదన్నారు . గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లా అభివృద్ధికి ఏమిచ్చారో జెడ్పీ చైర్మన్ చెప్పాలన్నారు.

# 2025 జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభం





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రుద్రంపేటలోని పివికెకె డిప్లొమా కళాశాలలో స్వాధ్యాయ-2025 పేరుతో రెండు రోజుల జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆవిష్కరణలు, పరిశోధన ధోరణి పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని, స్వాధ్యాయ అంటే స్వయంగా అధ్యయనం చేసుకోవడం అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రాజెక్టులు అత్యంత సృజనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. డిప్లొమా విద్య ఉజ్వల భవిష్యత్తుకు బలమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. స్వాధ్యాయను ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులు రూపొందించిన నమూనాలు రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకుంటున్నాయని తెలిపారు. ఈ ఏడాది 155 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయని, వాటిని వీక్షించేందుకు 3700కి పైగా విద్యార్థులు వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విచ్చేశారని వివరించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అకాడమిక్ డీన్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేలా రెండు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది. కార్యక్రమం కోసం ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయబడిందని నిర్వాహకులు తెలిపారు.

## రాయితీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రాయితీ రుణాలు మంజూరు చేస్తోందని, అందుకు అర్హులు అంతర్జాలంలో ( నెట్ ) నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్.దాస నాయక్ తెలిపారు. జనవరి 30 నుంచి నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు నమోదుకు ఉంటుందన్నారు. బిసి, ఈ బీసీ , కమ్మ, రెడ్డి, క్షత్రియ, కాపు, ఆర్యవైశ్య బ్రాహ్మణ, కులాలకు సంబంధించి 2024- 25 ఏడాదికి గాను స్వయం ఉపాధి పథకంలో భాగంగా ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. అర్హులైన వారు అంతర్జాలంలో నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. పరిపాలన అధికారి బలరాం రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.